ఆయుర్వేదాచార్య
శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
పూర్ణచంద్రోదయం
తులం 1-కి రు. 20-0-0
(బంగారు భస్మం విడిగా యివ్వబడును.)
వసంతకుసుమాకరం
తులం 1 కి రు. 25/- 300 విధములగ
ఆయుర్వేదౌషధములు దొరకును.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బ్రాడీపేట — గుంటూరు.

ఆంధ్రపత్రిక.

300082

వాల్కార్టు బ్రదర్సు

The Andhra Patrika, Madras. | Regd No. 1118. Vol 34 No 70 SATURDAY 21st JUNE 1947 | వెల ఒకఅణా | Founder: K. Nageswara Rao

బ్రిటిష్ పథకానుసారం బెంగాల్ అసెంబ్లీ సెక్షన్ల సమావేశం

సరిహద్దులో 'రిఫరెండం'

కాంగ్రెసువారు, పఠానులు బహిష్కరించవచ్చు

జిన్నాతో, గాంధి గఫర్ ఖాన్ సంభాషణలవైఫల్యం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, జూన్ 19: కాంగ్రెసువారున్నూ, కాంగ్రెసువాదులయిన పఠానులున్నూ సరిహద్దురాష్ట్రములో రెఫరండమును బహిష్కరిస్తారని తెలుస్తూ ఉంది. గాంధిజీ, బాద్షాఖాన్, జిన్నా సంప్రదింపులు విఫలము అయిపోయినవి. జూన్ 21 వ తేదీన పెషావరులో బాద్షాఖాన్ తన సహచరులను కలుసుకొని సంప్రదించిన తరువాత తిరిగి జిన్నాను బాద్షాఖాన్ కలుసుకొంటాడనే వర్తమానము ఎంతమాత్రమూ నిజముకాదు. జిన్నా ఏమార్చుకున్నా అనుకొన్నట్టుగానే అంగీకరించలేదు. ఇది యథార్థ విషయము.

మంత్రివర్గానికిన్నీ, లీగుకున్నూ మధ్య అభిప్రాయభేదాలు ఉన్న పార్టీతో ఒడంబడిక చేసుకొని కాలము పొందవలెనని జిన్నా అనుకొన్నారు. రెఫరండము అంశాలు మత సంబంధమైనవి అనీ, రాజకీయాలు అనీ రాంగ్రెసువారు అంటున్నారు. సంయుక్తప్రతిపత్తి కావలెనని కోరుతూ ఉన్న బాద్షాఖాన్ ప్రజలలో అంతఃకలహాలువచ్చి [illegible] రెఫరెండముతో సంబంధము లేకుండా సమస్యాపరిష్కారానికి బాద్షాఖాన్ పాటుపడుతూ ఉన్నాడని కాంగ్రెసు భావించి నిర్ణయించినాడు కాబట్టి పాకిస్థాన్‌లో పఠానులు సురక్షితముగా ఉంటారని లీగు వారు నచ్చచెప్పి నమ్మకము కలిగించేట్లయితే అభ్యంతరపెట్టకూడదని తన వారికి అనుచరులకు బాద్షాఖాన్ సలహా ఇస్తాడు.

సరిహద్దురాష్ట్ర మంత్రివర్గము రాజీనామా యివ్వవలెననే విషయము న్నూ చాలా ముఖ్యమయింది.

బాద్షాఖాన్ జేమరతుగా లొంగిపోవడమో లేక రెఫరండముద్వారా బహిరంగముగా పోరాటము సాగించడమో చేయవలెనని ఢిల్లీ డాన్ పత్రిక అంటూ ఉంది. అయితే బాద్షాఖాన్ జేమరతుగా లొంగిపోనూ లొంగిపోడు: రెఫరెండముద్వారా పోరాటమూ సాగించడని తెలుస్తూ ఉంది. పాకిస్థాన్ ప్రయోజనాలను పఠానులు వారి అంతట వారే తెలుసుకొనేట్లు చేస్తాడు. యావత్తు పని లీగ్ వారే చేయవలెనని కడుపున అభిప్రాయము. అందువల్ల పఠానులకు నచ్చచెప్పి వారికి నమ్మకంకలుగచేసే బరువు భారము అంతా లీగ్ మీదనే ఉందని ఇక్కడ ప్రాజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

గజ్నఫరలీఖాన్ పెషావర్ ప్రయాణం

లాహోరు, జూన్ 19: భారతప్రభుత్వ ఆరోగ్యశాఖా సభ్యుడు గజ్నఫరలీఖాన్ పెషావర్‌కు వెడుతూ ఇక్కడికి వచ్చాడు. సరిహద్దులో లీగు సన్నాహాలను పర్యవేక్షణ చేసేందుకు జిన్నా నియమించిన కమిటీలో ఈయన సభ్యుడు. ఈయన రేపు పెషావరుకు వెడతాడు.

లీగు ప్రచారకులు

పంజాబు లీగు అసెంబ్లీపార్టీ డిప్యూటీ నాయకుడు షౌకత్ హయత్ ఖాన్, మియా ఫిరోజుద్దీన్‌లు 60 మంది విద్యార్థులతో సరిహద్దురాష్ట్రంలో రిఫరెండం తమై ప్రచారం చేసేందుకు 24 వ పెషావర్ వెడతారు. లీగు నాయకులు సరిహద్దులో ఒకవారంరోజులు పుంసరిహద్దులో ప్రచారంచేసేందుకు నుండి 10 మంది లీగు వర్కర్లు పెషావర్ వెళ్లారు.

గవర్నరు కెరో

రదఖ్, జూన్ 19: సరిహద్దు గవర్నరు ఈ వేళ తన నివాసం [illegible]

(పేజీ చూడుము)

కాశ్మీర్ ప్రభుత్వ సైనిక సన్నాహాలు

విమానాలకోసం బ్రిటిష్ కంపెనీకి ఆర్డరు ఇచ్చిందట

[ఓరియెంట్ ప్రెస్]

శ్రీనగర్, జూన్ 19: కాశ్మీర్ ప్రభుత్వం తన సైనిక బలాన్ని అధికంచేయాలని నిశ్చయించుకున్నట్లుగా వార్తలు వస్తున్నై. కొన్ని విమానాల కోసం సంస్థాన ప్రభుత్వం ఒక బ్రిటిషు కంపెనీకి ఆర్డరు ఇచ్చింది. అప్పుడే రెండువిమానాలు ఇక్కడికి వచ్చినై. తుపాకులను తయారు చేసేందుకూ, పాత వాటిని బాగు చేసేందుకూ ఒక ఫ్యాక్టరీని నిర్మించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

రాష్ట్రవిభజన జరగాలని ముస్లిమేతర ప్రాంత శాసనసభ్యులనిర్ణయం

ఐక్య బెంగాలు కొత్తరాజ్యాంగపరిషత్తులో చేరాలని జాయింటు సమావేశ తీర్మానం

ప్రస్తుతరాజ్యాంగపరిషత్తులో చేరవలెనని 90 వోట్లు, ప్రతికూలంగా 126

కలకత్తా, జూన్ 20: బెంగాల్‌రాష్ట్ర విభజనసమస్యను పరిష్కరించడానికి రాష్ట్రశాసనసభ (అసెంబ్లీ) రెండు సెక్షన్ల సమావేశాలూ ఈ ఉదయం 11 గంటలకు లెజిస్లేటివ్ ఛేంబరులో జరిగినవి.

ముస్లిములు అధికసంఖ్యాకులుగా వున్న ప్రాంతాలకు చెందిన శాసనసభ్యులందరూ ఒకచోటా, ముస్లిమేతరులు అధికసంఖ్యాకులుగావున్న ప్రాంతాలకు చెందిన శాసనసభ్యులందరూ మరొకచోటా రెండు సెక్షన్లుగా సమావేశమైనారు.

రెండు సెక్షన్లలో వున్న కాంగ్రెస్ శాసనసభ్యులు సంయుక్తసమావేశం జరపడం అవసరమని ప్రతిపాదించినందున యూరపియన్లు తప్ప మిగతా అసెంబ్లీసభ్యులందరూ ఈ సాయంత్రం 3 గంటలకు సంయుక్తసమావేశం జరిపారు.

తమరాష్ట్రం ప్రస్తుత రాజ్యాంగపరిషత్తులో చేరవలెనా లేక కొత్తగా ఏర్పడే ముస్లిం రాజ్యాంగ పరిషత్తులో చేరవలెనాఅనే అంశంపై వోట్లు తీసుకున్నారు. 90 మంది సభ్యులు ప్రస్తుతరాజ్యాంగపరిషత్తులో చేరవలెననీ, 126 మంది కొత్త రాజ్యాంగపరిషత్తులో చేరవలెననీ వోటుచేశారు.

ముస్లిమేతర ప్రాంతాలకు చెందిన వంగరాష్ట్ర శాసన సభ్యులు రాష్ట్రవిభజన జరగవలసిందేనని నేటి సమావేశంలో నిర్ణయించారు. 50 మంది సభ్యులు విభజనకు అనుకూలంగానూ, 21 మంది ప్రతికూలంగానూ వోట్లు ఇచ్చారు. ముస్లిమేతర ప్రాంతాల శాసనసభ్యుల సమావేశం బ్రిటిష్ ప్రభుత్వపథకానుసారంగా నేడు జరిగింది.

సెక్షన్ల సమావేశంలో కాంగ్రెస్ సభ్యుల ప్రతిపాదన

సంయుక్తసమావేశం జరపడం అవసరమని ముస్లిం మెజార్టీ సెక్షన్ సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీనాయకుడు కిరణశంకరరాయ్‌గారు ప్రతిపాదించారు. ముస్లిమేతర మెజార్టీ సెక్షను సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ చీఫ్ విప్ శ్రీ ధీరేంద్రనాథ్ ముఖర్జీగారు సంయుక్తసమావేశం అవసరమని ప్రతిపాదించారు.

ఈవిధంగా ప్రతిపాదనలు చేయడానికీ, రెండుసెక్షన్ల సమావేశాలలో ఏ ఒక సభ్యుడు సంయుక్తసమావేశం కావలెనని కోరినా అట్టిసమావేశాన్ని జరపడానికి బ్రిటిషుప్రభుత్వ నూత్నపథకంలో అవకాశం వున్నది.

పథకంలోని 7-వ పేరాలో ఈవిధంగా పొందుపరిచారు:

"శాసనసభ్యుల సెక్షన్ల సమావేశంలో ఏ ఒకసభ్యుడు కోరినా శాసనసభమొత్తం సంయుక్తసమావేశాన్ని జరపవలసివుంటుంది. యూరపియన్ సభ్యులుమాత్రం హాజరు కావడానికి వీల్లేదు. ఉభయవర్గాల వారూ ఐక్యంగానే వుండవలెనని నిర్ణయించుకున్నట్లయితే, రాష్ట్రంమొత్తం ఏరాజ్యాంగపరిషత్తులో చేరేదీ సంయుక్త సమావేశంలో తెల్సుకోవలసి వుంటుంది."

బ్రిటిషుప్రభుత్వపథకంలో చెప్పిన ప్రకారం 25 మంది యూరపియన్ శాసన సభ్యులూ సమావేశాలకు హాజరుకాలేదు. ప్రేక్షకుల గెలరీని రానివ్వలేదు. పత్రికా విలేఖరులు మాత్రం హాజరైనారు.

ముస్లిం మెజార్టీప్రాంతాల సెక్షన్ సమావేశానికి అసెంబ్లీస్పీకరు నూరుల్ అమీన్ అధ్యక్షత వహించాడు. ఈ సెక్షనులో 145 మంది శాసనసభ్యులువున్నారు. ముస్లిమేతర మెజార్టీ సెక్షనుకు బద్ధ్వాను మహారాజాగారు అధ్యక్షత వహించారు. ఇందులో 80 మంది సభ్యులువున్నారు. రెండుసెక్షన్ల సమావేశాలకూ సభ్యులు దాదాపు అందరూ హాజరైనారు.

ఈ ప్రాముఖ్యమైన సమస్యను నిర్ణయించేందుకు సభ్యులంతా తొడ్పడవలెనని కోరుతూ నూరుల్ అమీన్ కొంచంసేపు మాట్లాడాడు. ఒక చాలా ప్రధానమైన అంశాన్ని నిర్ణయించేందుకు ఇక్కడ అందరూ సమావేశం అయినారనీ, వీరు ఇప్పుడు చేయబోయే నిర్ణయం భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో చాల ప్రధానమైనదిగా ఎన్నబడుతుందనీ ఆయన అన్నాడు.

సమావేశం ప్రారంభమైన వాతావరణంలో పరస్పరగౌరవాలు చూపబడ్డవి. లీగుసభ్యులు కాంగ్రెసు సభ్యులను తమతోకలిసి కూర్చోమని నవ్వుతూ అడిగారు. కాంగ్రెసు సభ్యులుకూడా త్రిరంగి ఆహ్వానించారు. సరిగా సమావేశం ప్రారంభమయే సమయానికి రెండుపక్షాలలోను కొందరు సభ్యులు ఎదటివర్గాల్లో కూర్చునివున్నారు. ముస్లిం ప్రాంతాలకి చెందిన సభ్యుల సమావేశం సాయంత్రం సంయుక్త సమావేశం పూర్తి ఐన 15 నిమిషాలకు మళ్లీ జరుగుతుంది. సంయుక్తసమావేశం మధ్యాహ్నం 3 గం. లకు ప్రారంభమౌతుంది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీనాయకుడు కిరణశంకరరాయ్ ఆసోసియేటెడ్ విలేఖరితో ఇలా అన్నాడు. విభజన అనేది బలవంతంగా మాకుఅంటగట్టబడ్డది. కాబట్టి అంగీకరిస్తున్నాము. కాని అది కొద్దికాలమే నిలిచివుంటుందని నాకు పరిపూర్ణవిశ్వాసం ఉన్నది. ఐక్యబెంగాలుకూ, ఐక్యభారతదేశాన్నీ సాధించేటందుకు మనం కృషిచేద్దాం."

హిందూ ప్రాబల్యం గల ప్రాంతపువర్గ సమావేశం లాంఛనంగా 5 నిమిషాలసేపు జరిగింది. రాష్ట్రం విభజింపకుండా ఉంచే పక్షంలో, ఏ పరిషత్తులో అది చేరేదీ నిర్ణయించేందుకు సంయుక్త సమావేశం అవసరమని ఏ సభ్యుడైనా కోరుతున్నాడా?" అని అధ్యక్షుడు బుర్దవాన్ మహారాజా ప్రశ్నించాడు. కాంగ్రెస్‌పార్టీ చీఫ్ విప్ ధీరేంద్రనాథ ముఖర్జీ ఆ కోరికను వెల్లడించటంచేత సమావేశాన్ని 3-15 లకు అధ్యక్షుడు వాయిదావేశాడు. అప్పుడు విభజనమీద ఒక నిర్ణయం చేయబడుతుంది. ఈ వర్గం మొత్తం సంఖ్య 80 మందికి 79 మంది వచ్చారు. ప్రధాని సుహ్రావర్దీ, రాష్ట్ర లీగు కార్యదర్శి అబుల్ హాషిం ఈ వర్గంలో ఉన్నారు.

శాసనసభా ఆవరణలోకి ఇతరు లెవ్వరినీ రానీయకపోవటంచేత జనమంతా గుట్టలుగా గుంపులుగా చేరారు. అన్నిచోట్లా కట్టుదిట్టమైన పోలీసు రక్షణ ఏర్పాటుచేయబడ్డది.

హిందుస్థానుమొదటిప్రధాని నెహ్రూ

డొమినియన్ పార్లమెంటు స్పీకర్ రాజన్‌బాబు

గోవిందవల్లభపంత్ ఆహారశాఖామంత్రి కావచ్చు

న్యూఢిల్లీ, జూన్ 19: భారత రాజకీయ పరిస్థితులలో జరగబోతున్న సత్వర పరిణామాల దృష్ట్యా భవిష్యద్వినియోగాలను గూర్చి ప్రచండంగా ఊహాగానం జరుగుతోంది.

ప్రచారంలో ఉన్న ఊహలన్నింటిలోనూ ఈక్రిందివి ఫలించే సూచనలు చాలా కనబడుతున్నాయి.

రాజ్యాంగ పరిషత్తు భారతదేశాన్ని స్వతంత్ర రాజ్యంగా ప్రకటించే సరికూ దేశం అనుభవించేది అధినివేశ హోదామాత్రమే! ఆసందర్భంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ ఉపాధ్యక్షుపదవి నుండి విరమించి, హిందూస్థాన్ అధినివేశ రాజ్య ప్రధాన మంత్రి అవడం తప్పదని నమ్ముతున్నారు.

రాజ్యాంగ పరిషత్తుకు డొమినియన్ పార్లమెంటు అధికారాలు రావడంతోటే పరిషదధ్యక్షుడు రాజేంద్రప్రసాదు పార్లమెంటు స్పీకరు అవడం కూడా తథ్యమే! అప్పుడాయన మంత్రివర్గంలో ఆహార మంత్రిగా ఉండడానికిష్టపడ్డాడు. కాంగ్రెసు వర్గాలను బట్టి చూచినా ఈ విషయం నిజమే అని తెలుస్తోంది. ప్రసాదు స్థానంలో పండిట్ గోవిందు వల్లభపంతు ఆహార మంత్రిగా నియమింపబడవచ్చు.

హిందూస్థాన్ డొమినియన్‌లో వివిధ రాష్ట్రాలకు ప్రభుత్వ భారతీయ గవర్నర్లు ఎవరవుతారన్న విషయంలో కూడా చాలా ఊహలు బయలుదేరుతున్నాయి. కాంగ్రెసువారు డాక్టరు అంబేద్కర్, రాజకుమారీ అమృత్‌కౌర్, సి. రాజగోపాలాచారి, సర్ మీర్జా ఇస్మాయిల్, సర్ గోపాలస్వామి అయ్యంగారు ప్రభృతులను సూచించవచ్చునని చాలామంది అనుకుంటున్నారు.

"ప్రపంచప్రజల పురోభివృద్ధికి ప్రెసిడెంట్ ట్రూమన్ అడ్డుపడుతున్నాడు"

పాలస్తీనా సమస్య: ఖాన్‌సాహెబ్ అభిప్రాయం

పెషావర్, జూన్ 19: పాలస్తీనా సమస్యపరిష్కారం కాకుండా, సామ్రాజ్యవాదులు అడ్డంపడ్డుతున్నారనీ, ప్రపంచంలోని కొన్నిదేశాల్లో ప్రజల పురోభివృద్ధిని అరికట్టడానికి, ట్రూమన్ ప్రయత్నిస్తున్నాడనీ సరిహద్దు ప్రధాని డా॥ ఖాన్‌సాహెబ్ ఒక పత్రికా సమావేశంలో అన్నాడు. పాలస్తీనా సమస్యనుగురించి మాట్లాడుతూ ఇట్లా అన్నాడు. "పాలస్తీనాలో ఒక్కసామ్రాజ్యవాది మిగిలి ఉన్నప్పటికీ, అక్కడ పరిస్థితులు ఇప్పటివలెనే సాగుతూవుంటై. పాలస్తీనాలో గాని, భారతదేశంలో గాని ఎక్కడైనా సరే ప్రజలే వాళ్లి భవిష్యత్తును నిర్ణయించుకోవాలి. పాలస్తీనాలో శాంతిని స్థాపిద్దామని ఇప్పుడు రాష్ట్రసమితిపడుతున్న వాళ్లే మొదట్లో ఆకలంతలను తీసుకువచ్చారు."

ప్రపంచ ఆయుధవిసర్జనసంఘంలో రష్యా పాల్గొనకపోవచ్చు

అమెరికాపథకానికి ఆస్ట్రేలియా రష్యాలవ్యతిరేకత

లేక్‌సక్సెస్, జూన్ 19: "భద్రతాసంఘం అనుమతిస్తే ఉల్లంఘించడానికి వీల్లేని ఎటువంటి ఆటమ్ కంట్రోల్ పథకానికీ సోవియట్ రష్యా అంగీకరించదు. భద్రతాసంఘం అనుమతిస్తే, పెద్ద రాజ్యాల వీటో అధికారం ఈ విషయంలో వర్తించదు," అని రష్యా ప్రతినిధి గ్రోమికో ఐక్యరాజ్యసమితివారి ఆటమ్ శక్తి కంట్రోల్ సంఘానికి ఇవ్వాళ తెలియజేశాడు.

"ఆటమ్ కంట్రోలువిధానంలో వీటో అధికారం వినియోగించడానికి ఆస్ట్రేలియా ఎన్నడూ అంగీకరించదు" అని ఆస్ట్రేలియన్ ప్రతినిధు లండతోరఫునా కర్నల్ విలియమ్ హాజ్సన్ అన్నారు.

ఆయుధవిసర్జన సమస్యనూ, ఆటమ్ కంట్రోలు సమస్యనూ కలిపి పరిష్కరించవలసిందనీ, ఆ రెంటినీ కలపలేనిపక్షంలో ఆయుధవిసర్జన కార్యక్రమమే వృథా అవుతుందని రష్యా హెచ్చరించినప్పటికీ, ఐక్యరాజ్యసమితి ఆయుధవిసర్జన సంఘం రష్యాసూచనను తోసివేసింది. అమెరికా ప్రతిపాదించిన అణ్వస్త్రసన్యాస పథకానికి పోలండు చేసిన సవరణమీద ఓటింగు జరిగింది. అమెరికాపథకానికి అనుకూలంగా ఎనిమిది, వ్యతిరేకంగా రెండు ఓట్లు వచ్చాయి.

అమెరికా పథకంలో ఆయుధవిసర్జనానికి అవలంబించవలసిన విధానం, సమితి సభ్యులు కానిదేశాల్లో నిరాయుధవిధాన సూచనలూ, నియమోల్లంఘనం చేసేవారినుండి రక్షించుకునే విధానం మొదలైనవి ఉన్నాయి

గ్రోమికో ప్రకటననుబట్టి రష్యా ఇక నుంచీ ఆయుధ విసర్జన సంఘ చర్చలలో పాల్గొనదని ఊహిస్తున్నారు. ఆటమ్ కంట్రోలు సమస్యను ఆయుధవిసర్జన కార్యక్రమంలో కలపకపోవడమే దీనికి కారణం. ఈ ప్రకటన ఫలితాలు మూడు విధాలుగా ఉండవచ్చునని ఊహిస్తున్నారు. ఆయుధవిసర్జన సంఘ కార్యక్రమాన్ని రష్యా వీటో అధికారంతో తోసివెయ్యవచ్చు. సోవియట్ ప్రతినిధి సంఘసమావేశాలకు హాజరైనా ఆటంశక్తి సంఘంలో చేసినట్లుగా సంభాషణలలో పాల్గొనకపోవచ్చు. ఇవిరెండూ కాకపోతే ధర్మగర్భర్భ్య సంఘాన్ని బహిష్కరించినటు అసలు ఈ సమావేశాల్లో సోవియట్ ప్రతినిధి బహిష్కరించవచ్చు.

ఏమైనప్పటికి ఆయుధవిసర్జన సంఘ భవిష్యత్తు అగమ్యంగానే ఉన్నది. ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి ప్రతినిధి ఒకడిల్లా అన్నాడు. "అధిక సంఖ్యాకుల నిర్ణయాన్ని తోసివేసి తన అభిప్రాయాలను బలవంతంగా ఇతరులచేత ఒప్పించడానికి రష్యా ప్రయత్నిస్తోంది. ఇది అప్పుడే రెండో పర్యాయం."

జమీందారీ శిస్తు రైత్వారీ పన్నుల్లకు తగ్గింపు

శాసనసభవచ్చేసమావేశంలో రెవెన్యూమంత్రిగారి రెండువబిల్లు

చెన్నపురి, జూన్ 20: రెవిన్యూ మంత్రి గౌ॥ కళా వెంకట్రావుగారు వచ్చే శాసనసభా సమావేశంలో జమీందారీల రద్దుబిల్లుతోబాటు జమీందారీ శిస్తును తక్కువ, రైత్వారీపన్నునకు సరిపడునటుల తగ్గించే బిల్లును తీసుకువచ్చుటకు కృషి చేయుచున్నారు. ఈ బిల్లులో వస్తుపూపకమైనట్టివీ, ధనరూపకమైనట్టివీ జమీందారీశిస్తును, ఆజుబాజులో రైత్వారీ గ్రామాలలోనున్న నంజా, పుంజా తోట పన్నులకు సరియగునటుల పన్నును తగ్గించుటకు నిర్ణయించుచున్నారు. ఈబిల్లును కొనితెచ్చుటకు ముఖ్యకారణ మేమనగా జమీందారీల రద్దుశాసనము రెండు మూడు నెలలో శాసనబద్ధమైనప్పటికినీ, సర్వే సెటిల్మెంట్లు పూర్తిచేయుటకు కొంత కాలవ్యవధి పట్టగలదు కనుక అంతవరకు జమీందారీ రైతులపై హెచ్చు పన్నుభారము ఉంచుట మంచిదిగాదని అభిప్రాయపడుచున్నారు. కొన్ని ఎస్టేట్లలో పన్ను ధనరూపకముగాగాక ధాన్యరూపకముగ నున్నది. ఆ ధాన్యపు శిస్తును గూడా ధనరూపముగామార్చి [illegible] వాటితో సమానముగా చేయుటకూడా జరుగును. ఈ తగ్గింపులు మామూలు పద్ధతులతోనే గాక శీఘ్రతరమైన మార్గములలో జరుగునని కూడా తెలియుచున్నది.

వీట్‌నామ్ ఆదర్శం

హొచీమిన్ ప్రకటన

సైగాన్, జూన్ 19: వీట్‌నామ్ ప్రభుత్వాధ్యక్షుడు డాక్టరు హోచీమిన్, ఫ్రెంచి యూనియన్ చట్రంలో పరస్పర సహకారంతో కలిసి మెలిసి ఉండవలసి ఫ్రాన్సు వీట్‌నాములు ఆదర్శమని ఇవ్వాళ తిరిగి ప్రకటించినట్లు ఫ్రెంచివార్తాసంస్థ తెలుస్తోంది.

వీట్‌నామ్ రేడియోలో హోచీమిన్ అన్నాడు: "ఫ్రాన్సు వీట్‌నాముల భవిష్యత్తులు దగ్గరగా [illegible] ఉన్నాయి. వీట్‌నామ్ ప్రజలు ప్రజాస్వామిక పాలనలో [illegible] అని వాంఛిస్తున్నారు."

[illegible] జూన్ 19: ఇన్వాయి ముఖ్యమంత్రి [illegible] అంతా ప్రధాని [illegible] గా రాజీనామా [illegible] వర్గాలద్వారా తెలుస్తోంది.

[illegible] ఆధిపత్యం [illegible] అధికార సంస్థ [illegible] తెలుస్తోంది.

ఒరిజినల్ యాకీమార్ [illegible]
REGISTERED TRADE MARK
చెయ్యువారు:-
గు. వెంకటనారాయణ
పెద్దబుచిరుపాలెం
గంగా [illegible]

గురువారం పంచాంగం

సర్వజిత్ సం॥ ఆషాఢ శు॥ తృతీయ
1947 సం॥ జూన్ 21 శనివారం
శ॥ కృతిక ఉ॥ 4 0 పుష్య రా॥ 11.21 వర్జ్యం
ప 9.6 ల 10.31 కు
శు॥ చవితి జూన్ 22 ఆదివారం
ఆ॥ చవితి ప 12 47 ఆర్ద్ర రా 9.6 వర్జ్యం
ప 10 57 ల 12 24 కు



ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ ఆషాఢ శు॥ తృతీయ
శనివారము

సరిహద్దులవివాద

"ఆంధ్రులు నలువది సంవత్సరములు ఓపికపట్టిరి. మరొక సంవత్సరము ఎందుకు ఓపికపట్టరాదు?" అని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకర్రావు దేవ్ గారు ప్రత్యేకరాష్ట్రము కానలె నని ఆందోళన చేయుచున్న ఆంధ్రుల ప్రశ్నించిరి. ఒక్క సంవత్సరములో కర్నాటక, కేరళ, మహారాష్ట్రములతో బాటు ఆంధ్రరాష్ట్రముకూడ ఏర్పడగలదని వీరు వెల్లడించిరి.

మరొక సంవత్సరములో తమకు ప్రత్యేకరాష్ట్రము లభించునని, తమ చిరకాలవాంఛ ఈడేరగలదని ఆంధ్రులకు నమ్మకము కలిగించిన శ్రీ శంకర రావు దేవుగారు కోరిన ప్రకారము వారు ఓపికపట్టి, కాంగ్రెస్ పెద్దలపై భారము వేసి నిశ్చింతగా నుండగలరు. కాని రాజ్యాంగపరిషత్తు వ్యవహార సరళి అట్టి నమ్మకమును కలిగించలేకపోవుటే గాక, భాషా రాష్ట్రాల నిర్మాణకలాపము తిరిగి వెనుకబడిపోగలదను సంశయము కలుగుటకు ఆస్కారమిచ్చినది. ఇందుకు శ్రీ శంకరరావు దేవుగారి వంటి కాంగ్రెస్ పెద్దల ప్రకటనలే కారణము.

"రాష్ట్రనిర్మాణ సాధ్యాసాధ్యముల విచారంబు ప్రత్యేక సంఘము తయారు చేసిన నివేదికను చూచుకొని రాజ్యాంగ పరిషత్తు క్రొత్తరాష్ట్రముల సరిహద్దు నిర్ణయసంఘమును నియమించును" అని కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటించెను పాకిస్తాన్ ప్రాంతము విడిపోయిన పిమ్మట భారత దేశమున భాషాప్రయుక్తముగ ఏర్పడవలసిన రాష్ట్రములు అయినను మాత్రమే గలవు. అట్టి రాష్ట్రముల నిర్మాణావకాశములను కాంగ్రెసు బ్రిటిష్ ప్రభుత్వము ఇదివరకు అనేక పర్యాయములు పరిశీలించి ఆంధ్ర, తమిళ, కేరళ, కర్నాటక మహారాష్ట్రముల స్థాపన వాంఛనీయమె గాక, సాధ్యమని కూడ స్పష్టముచేసియుండెను. అఖిలపక్ష మహాసభ తరఫున తయారైన నెహ్రూ కమిటి నివేదికయందును, బ్రిటిషు ప్రభుత్వము తరఫున క్రిప్స్ రాయబారి జారీచేసిన ప్రకటనయందును ఈ విషయము సమర్థించబడియుండెను.

ఇప్పుడు రాజ్యాంగ పరిషత్తు ఇదివరకు ఇచ్చిన ప్రకటనలకు విరుద్ధమైన ప్రకటన చేయడమే గాక, భాషా రాష్ట్రాల నిర్మాణ క

ఏ కొంచెమైనా సహాయ పడుతుంది

నేను, త్యాగము యిదే యీ దేశ చైతన్య విధానము. మిత్రులారా మీరు గూడా తమ కున్న శక్తుల కొద్దులో నే అన్నల కిష్టులనికి యిష్టపడినారు.

ఒక సంస్థగా యేర్పడి పరూల్లను పోగు చేసి ధర్మకార్యములను వ్యాపిపరచుచున్న యెడల కొద్దికొద్ది విరాళములతో యెంతసేపు కొప్ప పనులనైనా చేయవచ్చును.

అలాంటి పని చేయటానికే ముద్రాస ప్రావిన్సియల్ బెల్లాక్షేత్రం పండు తలపెట్టినది. విశ్వసనీయులైన సభ్యులచే యేర్పరుపబడి బాధ్యత గలవారిచే నిర్వహింప బడుచున్న ఈ నిధికి ఉదారశక్తి యన్నట్లు, మీరు గూడా మీకు శక్తి నైన సహాయం చేయగలరా?



చిట్ బెండరు నోటీసు

విశాఖపట్నంజిల్లా, అరకు, అరకు

వేలీ కాలనైజేషను స్కీముకు - ఐదు మంచములు పట్టు ఒక బిస్తోలేషను వార్డు (పెవిలియన్ మాదిరి) నిర్మించుటకు, సైజాగు నార్తు డివిజన్, ఎగ్జిక్యూటివ్ యింజనీరు గారినే విజయనగరంలో వారి ఆఫీసునందు, 16-7-1947 తేదిని సాయంత్రము 5 గంటల వరకు సీలు వేసిన కెండర్లు తీసుకొనబడును.

2. కెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. సదరు ఫారములు, విజయనగరం యెగ్జిక్యూటివ్ యింజనీరుగారి ఆఫీసుకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

3. యెగ్జిక్యూటివ్ యింజనీరుగారివద్ద సెట్టు 1-కి 8 రూపాయలు వంతున చెల్లించి కంట్రాక్టు డాక్యుమెంట్లు సెట్టు 25-6-1947 తేదిని తరువాత నుండి పొందవచ్చును. ఈ సొమ్ము యే పరిస్థితులలోను వాపసు చేయబడదు.

4. విజయనగరములో సైజాగు నార్తు డివిజను యెగ్జిక్యూటివ్ యింజనీరుగారి ఆఫీసులో పని వేళలందు 11 గంటలు లగాయితు 5 గంటలమధ్య యెప్పుడైనను, కెండరుదార్లు కంట్రాక్టు డాక్యుమెంట్లు చూచుకొనవచ్చును.

కెండరు నోటీసులో తెలిపిన వరతులు ననుసరించి కెండరుదారు రూ 600/- అక్షరాల ఆరువందల రూపాయలు ధరావతు మొత్తము డిపాజిట్టుచేసి ప్రైజరీ చలానా కెండరుతో జతపరుపవలెను.

6. పైన తెలిపిన 5-వ పేరాలోని నిబంధనకు సరిగా లేని కెండర్లు నిరాకరింపబడును.

7. గెలుపు పొందిన కెండరుదారు, సెంబరు కి. డబ్ల్యు. డి. ఎ. 58 డిపార్టుమెంటల్ ఫారములోనే అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

(Sd) కె. ఆచార్యులు,
18-6-47. ఎగ్జిక్యూటివ్ యింజనీరు,
సైజాగ్ నార్తు, విజయనగరం.

ప్రకటన

తిరుపతి మునిసిపాలిటీ

5,00,000 కండెలు

మునిసిపాలిటీలు ఆక్టు 80-వ సెక్షనుకింద గవర్నమెంటువారి నెం. 600 L. A. గల ఆజ్ఞ ప్రకారం ఈ మునిసిపాలిటిలో పన్నులు స్కావింజింగ్ పన్నును కలుపు విలువపై నూటికి అర్థ రూ. 1.12-0 వంతున విధింపబడుచుండవలయునని నిర్ణయింపబడినది.

చేయబడి మధుర రాజులు నాయుడు, & స్పెషల్ ఆఫీసరు, శ్రేష్ఠమైన కంపెనీ, తిరుపతి. 16-6-47.

మధుర మిల్ సేవా సంఘం

ఆయ్యా పేట

మధుర, ట్యాక్సు జస్టిస్ పార్టీ మేనేజర్ తెలుగు, పేద, అన్యాక్రాంతుల ఆదుకుకి, శోభనఖర్చు, చేత, అల్లిక ఫ్యాక్టరీ రించును. జూలై 5-వ తేదీ మేవ్రకి దరఖాస్తులు వివరము కోరదగినవారి.

కార్యదర్శి.

మా

ఒంటినూలు - జం

పడుగునూలు - కొండి జోస్యులు

కోంబ్రియా వ్యత్తు గురించి 5 ప్రశ్నలకు సరి రు. 2-0-0 వి. పి. ఖర్చు 5-0. జయవికరణి అద్వైత త్రం. రు. 3. జాతకచక్రం వృత్తి తెలువలెను.

మెసర్సు ఏ. అం

ం. తిరుత్తణి. M. S. M

బొలి

బ్రిటిష్ విదేశాంగ వ్యవహారాలు

కామన్సుసభలో చర్చ

లండన్, జూలై 19: "సోవియట్ రష్యా బ్రిటిష్‌మధ్య రాజకీయంగా సెలకొనిన సన్నిహితసంబంధాలు కొనసాగుతూ ఉన్నాయని చెప్పటం ప్రజలను మోసపుచ్చడమే. హంగరీ అంతరంగిక రాజకీయ వ్యవహారాలపై కమ్యూనిస్టు అకస్మికదాడి, కట్టుతంగా సంభవించిన విషమపరిణామాలు వీటినిబట్టి చూస్తే, కమ్యూనిస్టు ప్రాబల్యం ఎక్కడా బలిశానున్న దేశం స్వేచ్ఛగా ఉండలేదు! (వీనినిగురించి అప్పుడే వదంతులు వ్యాపించాయి) లేక ఇబలీయా అని ప్రజలు ఆందోళనపడుతున్నారు." అని బ్రిటిషు ప్రభుత్వ మాజీ విదేశాంగశాఖా కార్యదర్శి కన్సర్వేటివ్ సభ్యుడు అయిన ఆంథోని ఈడెన్ యివ్వాళ బ్రిటిషు విదేశాంగ వ్యవహారాలపై కామన్సులో జరిగిన చర్చ సందర్భంలో ప్రకటించాడు.

బల్గేరియా ఎసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడైన పెట్కోఫ్ అరెస్టునుగురించి మాట్లాడుతూ, ప్రజలు తమ అభిప్రాయానుగుణమైన ప్రభుత్వ పద్ధతిని యేర్పాటుచేసుకొనే హక్కును ఇలాంటి కమ్యూనిస్టు నిర్బంధాలు భంగపరుపజాలవని ఎవరూ అనలేరు అని ఈడెన్ అన్నాడు.

బిరోపాఖండ దేశాలపట్ల బ్రిటిషు ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై యివ్వాళ కామన్సుసభలో చర్చ జరిగింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రధాన వక్తలు ఆంథోనిఈడెన్, ఎర్నెస్టు బెవిన్. ఆంథోనిఈడెన్ చర్చను ప్రారంభిస్తూ యిలా ఉపన్యసించాడు.

బిరోపాఖండంలో గానివ్వండి లేక మూర్ప్రాచ్య దేశాలలో కానివ్వండి, మొత్తంమీద అంతర్జాతీయ రాజకీయ రంగంలో యిటీవల సంభవించిన పరిణామాలు చాలా ఆందోళనకరంగా ఉన్నాయి.

విజేతలైన మిత్రమండలి రాజ్యాలు, నిర్మాణాత్మకమైన జడంబడికను కుదుర్చుకోలేకపోవడంమూలంగా, బిరోపా పునరుద్ధరణ కార్యక్రమం విచ్ఛిన్నమైపోవలసి వచ్చింది.

నాజీ రాక్రమణ బంధాలనుండి విముక్తమైన అల్పరాజ్యాలపట్ల, నాజీ జర్మనీకి పూర్వఉపగ్రహ రాజ్యాలుగా ఉన్న దేశాలపట్ల, విజయాన్ని సాధించిన ఆక్రమరాజ్యాలు, అన్యోన్యంగా సహకరించి, అభివృద్ధికి దోహదమిచ్చే సమష్టి విధానాన్ని అనుసరిస్తాయనే ఆశాభావంతో శేషయుద్ధానిర్ణయం, పోట్సుడాం ఒడంబడిక ఐక్యరాజ్యప్రణాళిక, పరాజిత రాజ్యాలకు ప్రతిపాదింపబడిన మరతులు, యిటీవలి సంధి ఒడంబడికలు—యివన్నీ జరిగాయి.

స్వేచ్ఛగా ఎన్నికలు జరగడానికి అవకాశమిస్తూ ప్రతిదేశము, తత్ప్రజాభిప్రాయానుసారం, ప్రభుత్వ పద్ధతిని నెలకొల్పుకోడానికి అనుమతిస్తాం అని యాల్టా ఒడంబడికపై చేవ్రాళ్లుపెట్టి ఆక్రరాజ్యాలన్నీ అంగీకరించాయి. అంతేకాకుండా శత్రు రాజ్యాలలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పరస్పరం తెలుపుకొందామనిగూడా త్రిమండలి రాజ్యాలు ఒప్పందం చేసుకొన్నాయి. ఇటీవలి హంగరీ రాజకీయ పరిస్థితులపై సమగ్రమైన సమాచారాన్ని మాకు తెలియజేయమని బ్రిటిష్ ప్రభుత్వం తరపున విదేశాంగశాఖా కార్యదర్శి బెవిన్ సోవియట్ రష్యా నడుగగా సోవియట్ రష్యా త్రోసిపుచ్చింది. రుమేనియాలో రాజకీయపరిస్థితులకు స్వేచ్ఛలేకుండా ఉన్నదని తెలుపుతూ బ్రిటిష్ప్రభుత్వం వరుసగా కొన్ని ఆక్షేపణలు తెలియజేసినప్పటికి రష్యా వాటిని లెక్కచేయలేదు; అప్పటి నుంచి రాజకీయంగా ఎన్నో అరెస్టులు జరుగుతున్నాయి. ఈ అరెస్టులకు గురియైన వారిపై అరోపణలేమో మనకు తెలియపర్చబడలేదు. విచారణగూడా లేకుండా అరెస్టు కావింపబడిన శాశాగారాలలో మ్రగ్గుతున్నారు. ఇలాంటి పద్ధతులే బిరోపాలోని యితర దేశాలలోగూడా అనుసరింపబడుతున్నాయి. యుద్ధ నష్టపరిహారం విషయంలో తమకు అధిక సౌకర్యాలు లభింపజేసుకోవాలనే, తలంపులో, ఆస్ట్రియా ప్రభుత్వంలోని కమ్యూనిస్టు సభ్యుల సంఖ్య హెచ్చించుకోడానికి రష్యా ప్రయత్నిస్తోంది. ప్రస్తుతానికి పరిస్థితి ఆదుపులో ఉన్నా, మొత్తం హంగరీపై కమ్యూనిస్టులదాడిఅనంతరంయిలాంటి సంఘటనలు ఆందోళనకు హేతువుగాక మానవు. బిరోపాఖండంలో మనకు పొరుగు రాజ్యాలుగా ఉన్నవాటితోటి, ముఖ్యంగా ప్రాంసుతోటి, ఆర్థిక వ్యవహారాలలో సన్నిహిత సహకారాన్ని బ్రిటన్ పెంపొందించుకోవాలని, 1945 నవంబరులో బ్రిటిషు విదేశాంగ వ్యవహారాలపై కామన్సులో చర్చజరిగినప్పటినుంచి హెచ్చరిస్తూనే ఉన్నాను. బ్రిటిషుసామ్రాజ్యంతోను, అధిక వలరాజ్యాలతోటి, వలస రాజ్యాలతోటి వాణిజ్యం యితోధికంగా అభివృద్ధి అవడానికి, యీఆర్థిక సహకారం ప్రతికూలంగా ఉండదు. బిరోపా పునరుద్ధరణకై జార్జిమార్షల్ సూచించినప్రణాళికనుగురించి ముచ్చటిస్తూ యిది చాలా ఉత్తమోత్తమైన ప్రణాళికఅని, ప్రపంచ చరిత్రలో మచ్చుకున్నత స్థానాన్ని ఆక్రమించిన చర్యల శ్రేణికి చెందుతుందని ఈడెన్ అన్నాడు. అమెరికా సహాయాన్ని స్వీకరించవలసిన బాధ్యత బిరోపా దేశాలపై నున్నదని ఈడెన్ అన్నాడు. బిరోపాఖండంలో నూతనశక్తిని సృష్టించడానికి యీ ప్రణాళికద్వారా మనకు బాగా తోడ్పడగల అవకాశాన్ని జారవిడుచుకోగూడదని ఈడెన్ హెచ్చరించాడు.

తరువాత హన్నా ధ్యానాలమధ్య బెవిన్ లేచి యీలా ప్రసంగించాడు. "మార్షల్ ప్రణాళికకు సంబంధించి ఫ్రెంచి విదేశాంగమంత్రి నేను తీసుకొని విషయాలను చర్చించడం మార్షల్ ప్రణాళిక పరిశీలనకే జూలై 23-వ తేదీన జరుగనున్న సమావేశంలో మాతోపాటు పాల్గొనవలసిందిగా రష్యాకు ఆహ్వానం పంపడానికి నేను ఫ్రెంచి విదేశాంగమంత్రి నిశ్చయించుకొని ఆప్రకారం ఆహ్వానాన్ని పంపాము. సోవియట్ సమాధానానికి ఎదురుచూస్తున్నాం. సమాధానం వచ్చేటంతవరకు, యీ ప్రణాళికవిషయమై నేను యివ్వాళే సమగ్రమంగా యేమీ చెప్పలేను. మార్షల్ ప్రణాళికద్వారా స్వీయపునరుద్ధరణకు బిరోపాకు సమర్థవంతమైన అవకాశం లభించిందని మాత్రమే నేను ప్రస్తుతానికి చెప్పగలను. బ్రిటిషు ప్రభుత్వంగూడా యీ అవకాశాన్ని జారవిడుచుకోదని నేను విశ్వసిస్తున్నాను. మాటలుకు మేము యీ అవకాశాన్ని వినియోగించుకొంటామని నేను చెప్పాను. అవసర కార్యనిర్వహణకు యింతవరకు మనమే మీ ఆలస్యం చేయలేరు. ఏది ఎలా ఉన్నప్పటికీ, మనలక్ష్యం ముఖంగా పురోగమిస్తాం.

మైసూర్ సంస్థాన నిర్ణయం

స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గహర్షం

బెంగుళూరు, జూలై 19: రాజ్యాంగ పరిషత్తులో చేర మైసూరు గావించిన నిర్ణయము నకు సంతసము వెలిబుచ్చు తీర్మానము నొకదానిని నేడు మైసూరు సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గమువారు గావించిరి. మైసూరు ప్రజల గాఢవాంఛను మైసూరుమహారాజుగారి ఈనిర్ణయము నఫలపరుచుచుండెనని తీర్మానము తెలిపెను.

'ఇప్పుడు జరిగిన నిర్ణయము యిదివరకప్పుడో జరుగవలసినది. వినను, హైదరాబాదు, తిరువాంకూరు స్వతంత్రమను సంకల్పమును ప్రకటించిన సమయమునను, మైసూరువైఖరి విషయమై అనుమానము భయము యేర్పడియుండిన సమయమునను మైసూరు రాజ్యాంగపరిషత్తులో చేర నిర్ణయించుట సంతోషకారణమగుచున్నది. మైసూరు రాజ్యాంగపరిషత్తులో చేరుట యూనియనుయొక్కయు, దానిలో చేరియుండు భాగములయొక్కయు హక్కులు బాధ్యతలు నిర్వచింపబడు యూనియను రాజ్యాంగ మేర్పడుటకు సూచకారిగా నుండునని, అందరి క్షేమలాభములకు వివిధ భాగములు యూనియనులో చేర నిలసనని ఈసభవారు విశ్వసించుచున్నారు అని తీర్మానము తెలుపుచున్నది.

మైసూరు ప్రతినిధుల నందరిని శాసనసభయందలి ప్రజానియోజితసభ్యులు ఎన్నుకొనవలెనని యిదివరలో తాము కోరుచుండిన కోర్కెను సభవారు పునరుద్ఘాటించి మరేమార్గము తమకు అంగీకారముగాను, సంతృప్తికరముగాను వుండదని ప్రకటించిరి.

మహారాజుకు మైసూరు కౌన్సిలు అభినందనాలు

బెంగుళూరు, జూలై 19: రాజ్యాంగ పరిషత్తులో చేర నిశ్చయించినందులకు మైసూరు మహారాజుగారి నభినందించు తీర్మాన మొకదానిని నేడు మైసూరు లెజిస్లేటివ్ కౌన్సిలువారు గావించిరి.

భారతప్రజల రాజకీయాశయముల విషయమై కాంగ్రెసుకును ముస్లిం లీగుకును రాజీ కుదిర్చువారులకు నేతృవారు మరియొక తీర్మానంద్వారా లార్డు మౌంట్ బాటెనును అభినందించిరి. అ. ప్రె.

కొల్హాపూర్ ప్రవేశం?

న్యూఢిల్లీ, జూలై 18: కొల్హాపూర్ ప్రభుత్వసలహాదారు ఎ. బి. లాథే నేడు సర్దార్ పటేలును కలుసుకున్నాడు. ప్రజాపరిషత్తులో కొల్హాపూరు సంస్థానం పాల్గొనే విషయాన్ని వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

ఐదేళ్లలో సంపూర్ణ మద్యపాన నిషేధము

మైసూరు ప్రభుత్వ నిర్ణయము

బెంగుళూరు, జూలై 19: 1947 సంవత్సరం జూలై 1 తేదీ నుండి మైసూరు సంస్థానములో మద్యపాన నిషేధమును కొంతవరకు ప్రవేశపెట్టి, క్రమక్రమముగా 5 సంవత్సరములలో సంస్థానము నంతంతట పూర్తిగా మద్యపానము నిషేధింప సంస్థాన ప్రభుత్వము నిశ్చయించినది. 1947-48 ఆర్థిక సంవత్సరములో ఎక్సైజు దుకాణములు, మద్యముల సరఫరా 100 కి 20 వంతులు తగ్గింపబడును. అట్లులే ప్రతి సంవత్సరము 100 కి 20 వంతులు తగ్గింపబడును 5 సం॥ములలో మద్యపానము పూర్తిగా నిషేధమగును, మద్యపాన నిషేధ కమిటీవారు యిటీవల తీవ్రముగా తమ సలహాలను ప్రభుత్వమువారికి నివేదించియుండిరి. ఈ సలహాలను అంగీకరించుచు ప్రభుత్వమువారు నేడు ఒక ఉత్తరువును జారీచేసిరి.

(అ. ప్రె)

హైదరాబాద్ సంస్థాన కాంగ్రెసునుంచి రాజీనామా

హైదరాబాద్, జూలై 18: "జేరాభిప్రాయమువల్లనే మేము ఈ పని చేయవలసి వచ్చింది" అని ఫారసీ కాశీనాథరావు వైద్య, సుందరుల నరసింహారావు, రామచార్లుగార్లు ఒక ప్రకటనను చేసినారు. ఆ ప్రకటనలోని ముఖ్యాంశాలు.

"హైదరాబాద్ సంస్థాన కాంగ్రెసులో మా పదవులకు రాజీనామాలు ఇచ్చినందుకు అపోహలు కలిగినట్లుగా తెలుస్తూ ఉంది. లక్ష్యాల విషయములో కాంగ్రెసుకును, మాకున్నూ అభిప్రాయభేదాలు లేకపోయినప్పటికిన్నీ కొన్ని పద్ధతులలో కాంగ్రెసు కార్యవర్గమువారికిన్నీ, మాకున్నూ అభిప్రాయభేదాలు కలిగినవి. ఆ అభిప్రాయభేదాలను అన్నిటినీ వెల్లడించడానికి ఇది తరుణముకాదు. రాజీనామాలు ఇవ్వడములో చిక్కులు కలిగించడము మా అభిప్రాయముకాదు. హైదరాబాద్ భారత యూనియన్‌లో చేరవలెనని రాజ్యాంగ పరిషత్తుకు ప్రతినిధులను పంపించవలెనని మా అభిప్రాయము. హైదరాబాద్ సంస్థానములో వయస్కులు అందరూ ఎన్నుకొనే ప్రతినిధులతో హైదరాబాద్ రాజ్యాంగరచనాపరిషత్తు ఏర్పడవలెను. హైదరాబాదు సంస్థానము స్వతంత్రము కావడము అనేది వ్యర్థ ప్రతిపాదనము అని మా అభిప్రాయము.

నిజాంసంస్థానములో హరిజనులసంఖ్య

పూనా, జూలై 18: హరిజన సేవక సంఘం ప్రధాన కార్యకర్త శ్రీ ఎ. వి. ఠక్కర్ గారిల్లా ప్రకటిస్తున్నారు: నిజాం సంస్థానంలో 40 లక్షల హరిజనులున్నారని షెడ్యూల్డుకాస్టుల ఫెడరేషన్ అధ్యక్షుడన్నట్లు ఒకవార్త వచ్చింది. నిజాంలోని హరిజనులసంఖ్య 40 లక్షలన్నది తప్పు. 1941 జనాభా లెక్కల ననుసరించి హరిజనులసంఖ్య 29,28,000 మాత్రమే.

కథియవార్ సంస్థానాధీశుల సభ

రాజకోట్, జూలై 18: కథియవార్ సంస్థానాధీశ్వరులు జూలై 26 తేదీని రాజకోటలో సమావేశమయ్యెదరు. ఆ సభలో వారు, ఇదివరలో కథియవార్ పొలిటికల్ ఏజన్సీవారుచేయుచుండిన పనులను స్వయముగా తాము నిర్వర్తించుట కవసరమైన యేర్పాట్లు పూర్తిచేసెదరని తెలియచున్నది. అ. ప్రె.

రాజప్రతినిధి భవనాన్ని పురావస్తుప్రదర్శనశాలగా మార్చాలి

కాశీ, జూలై 18: ఉత్తరోత్తరా న్యూఢిల్లీలోని రాజప్రతినిధి భవనాన్ని జాతీయ పురా వస్తుప్రదర్శనశాలగా మారిస్తే బాగుంటుందని, పురా వస్తుశాఖ డైరెక్టరులయిన డాక్టరు మార్టిమెర్ హ్వీలరు గారు నే డిక్కడ ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నాడు.

విడిపోతున్న దేశభాగాలను తిరిగి ఏకంచేయడం యువకులవిధి

పురుషోత్తమదాస్ టాండన్ ఉద్బోధ

ఝాన్సీ, జూలై 18: "కాంగ్రెసు కార్యవర్గం దేశవిభజనను గూర్చి ప్రజాభిప్రాయం తీసుకున్నట్లయితే దాని నిర్ణయం మరొకవిధంగా ఉండేది" అనియు, సి. అసెంబ్లీస్పీకరు పురుషోత్తమదాసు టాండన్‌గారు అన్నారు.

మహోబాదీ లక్ష్మీదాయి వ్యాయామశాల ఆధ్వర్యంలో జరిగిన సభకు అధ్యక్షత వహించి టాండన్‌గారు ఉపన్యసించారు.

"ప్రజల్లో అధికసంఖ్యాకులు బ్రిటిషువారి నూతన పథకానికి వ్యతిరేకులై ఉన్నారు. కాంగ్రెసు ఈ నూతనపథకాన్ని అమోదించడంవల్ల యువకుల భవిష్యత్తుకు ఇది మరిన్ని వాయ్యకలుగుతాయి. దేశంలో విడిపోతున్న భాగాలన్నిటినీ తిరిగి ఏకంచెయ్యడం యువకుల విధి. అంతలో ఆయా భాగాలమీదికి దండెత్తివచ్చే ఇతరులనుండి వాటిని రక్షించడానికి యువకులందరూ సన్నద్ధులుకావాలి. వచ్చిన అవకాశాలను తెలిసికొని యువకులు మహోద్రేకంతో ప్రవర్తించవలసిన కాలం కన్పిస్తుంది. అటువంటి స్థయిర్యంతో మనం ప్రవర్తించ లేకపోతే ఇంతవరకూ ఇతరులతో కలిసివున్న ప్రాంతాలనుగూడా శత్రువులు ఇనపకత్తులతో రాక్షసి చెయ్యవచ్చు

ప్రజలందరూ, అందులో ముఖ్యంగా విద్యార్థులు రక్త నదులకు నిర్మాణగిరి నవలి, అయుధప్రయోగంలో శిక్షణపొందాలి. ఇది ఈనాడు అత్యంతావశ్యకమైనవిషయం. మన కన్నివైపులనుంచి అపాయాలు కలుగుతున్నాయి. అలుగొన్న రోదేర్లలా శత్రువులు సమయంకోసం ఎదురుచూస్తున్నారు. దేశంలో ప్రతియువకుడూ సాయుధుడై మాతృదేశరక్షణకై సిద్ధపడాలి.

ఎటువంటి పరిస్థితులతోనూ ఆయుధాలు ముట్టుకోగూడదని అహింస అహింసకు దురర్థం చెప్పడమే: నా విశ్వాసానికి భంగపర్చితే ప్రళయాత్మకం. అందులో క్షత్రియుడు దుష్టులను శిక్షించమని అర్జునునకు హితబోధ చేశాడు.

నేను త్వరలోనే దేశరక్షణకోసం జాతీయ సైన్యం ఏర్పాటుచేస్తున్నాను. యువకులందరూ తండోప తండాలుగా అందులో చేరాలి."

"ఇండోనీషియాలో వెంటనే కేంద్ర ప్రభుత్వస్థాపన జరిగితీరాలి"

ప్రధాని డా॥ షరీర్ రేడియో ప్రసంగం

రిపబ్లికన్ సమాధానంపై డచ్చిమంత్రివర్గ సమాలోచన

బటేవియా, జూలై 19: డచ్-ఇండోనీషియా అధికారులమధ్య సంప్రదింపులు ఇంకా జరగాలని డా॥ షరీర్ ఈరోజు రాత్రి రేడియోప్రసంగంలో విజ్ఞప్తి చేశాడు. జూలైమాసం మధ్యలోగా తాత్కాలిక కేంద్ర ఫెడరల్ ప్రభుత్వం ఏర్పడాలనీ, ఆ కేంద్రప్రభుత్వశాఖలలో భవిష్యత్తులో రానున్న స్వతంత్ర ఇండోనీషియన్ ప్రభుత్వకార్యములను యివ్వడానికి మొదలుపెట్టాలనీకూడా షరీర్ కోరాడు.

డా॥ షరీర్ విజ్ఞప్తి

"తూర్పు ఇండోనీషియా, పశ్చిమ బోర్నియోలుకూడా ఈ సంప్రదింపులలో భాగస్థులుగా వుండాలి. ఇండోనీషియన్ పరిస్థితి నావరించిన కారుమబ్బులు అన్నవే విచ్చిపోయి వెలుగుకు, ప్రశాంతకు తావీయగలవు. డచ్ ప్రతిపాదనలపై ఇండోనీషియన్ రిపబ్లికన్లు సమాధానం యిచ్చిన తర్వాతే పరిస్థితి ఆమోదయోగ్యం వుంది. ఉభయదేశాలమధ్య యుద్ధం జరగక మానదని అందరూ భావిస్తున్నారు. రిపబ్లికన్ సమాధానం డచ్ ప్రతిపాదనలను తిరస్కరించినట్లుగా వున్నదని కొందరు అన్నారు. కాని ఇండోనీషియన్ అత్యంత త్వరలో, ఆచరణయుక్తంఅయిన సమాధానం డచ్‌వారనందులకే ఈ సమాధానాన్ని యిచ్చారు.

రెండుపక్షాలవారి ఆశయాలపైనా ఇంకా సంప్రదింపులు జరగాలి. మేము సమాధానం యిచ్చినతర్వాత ఏమీ సంప్రదింపులు జరగలేదు. నిష్కర్షగా లొంగిపోవటంగానీ, అనవసరంగా యుద్ధానికి కాలు దువ్వటంగానీ రిపబ్లికన్ విధానం కాదని నేను ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నాను." అని షరీర్ ముగించాడు.

ఇండోనీషియన్ ప్రతినిధులతో షరీర్ సమాలోచన

బటేవియా, జూలై 19: ఇండోనీషియన్ రిపబ్లిక్ ప్రధానమంత్రి డా॥ సుతాన్ షరీర్, తూర్పు ఇండోనీషియా, సెలిబస్ రాజ్యాల ప్రధానమంత్రి నర్జా మెంగ్కీకను, పశ్చిమబోర్నియో రిపబ్లిక్ అధ్యక్షుడు సుల్తాన్ హమీద్‌ను ఈరోజు కలుసుకున్నాడు. ఈ మూడురాజ్యాలు కలిస్తే యూనైటెడ్ స్టేట్సు అఫ్ ఇండోనీషియా స్వరూపం సమగ్రంగా వుండగలదు.

ఈ సమావేశం తర్వాత పశ్చిమబోర్నియో అధ్యక్షుడు, తూర్పు ఇండోనీషియా ప్రధాని ఒక సంయుక్తప్రకటన చేస్తూ డచ్ ప్రతిపాదనలకు ఇండోనీషియాపట్ల యిచ్చిన సమాధానం అంగీకారయోగ్యంగా లేదని, అందులో మార్పులు చేయాలనీ అన్నారు.

ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ బల్లార్డు ఈరోజు డా. సుతాన్ షరీర్‌ను కలుసుకున్నాడు. తాను డా. షరీర్‌తో రాజకీయ వ్యవహారాలను గురించి మాట్లాడినట్లు ఈయన అన్నాడు.

డా॥ సుతాన్ షరీర్, అమెరికా కన్సుల్ జనరల్ వాల్టర్ ఫుట్‌ను ఈరోజు కలుసుకున్నాడు. బ్రిటిషు కాన్సుల్ జనరల్ కె. యం. మెక్లీన్‌ను కూడా ఈరోజు కలుసుకుంటాడు.

ఈ విషమపరిస్థితిలో తరువాత ఎస్టులండన్ నుండిగాని, హేగ్ నుండిగాని రావచ్చునని రాజకీయవర్గాలలో అనుకుంటున్నారు.

హాలెండులో ప్రదర్శనలు

ఇండోనీషియాకు అదనపు సైన్యాలను పంపించరాదనీ, యిప్పటున్న సైన్యాలను [illegible] 15,000 మంది ప్రజలు వీధులలో ప్రదర్శనాలు చేసినట్లు అంస్టర్‌డాంనుండి వార్త వచ్చింది. ఈ 15,000 మంది సమావేశంలో సోషలిస్టు, కమ్యూనిస్టు కార్మికపక్ష నాయకులు మాట్లాడుతూ ఇండోనీషియా సమస్యాపరిష్కారం కేవలం బలప్రయోగంవల్ల జరగదు అని ఉద్ఘాటించారు.

సెలవుమీద న్యూజిలాండులో వున్న, జాన్సేయ ఆసియా బ్రిటిషు స్పెషల్ కమిషనర్ జార్జు కిల్లెరన్ మళ్లీ సింగపూరు చేరుతాడు. ఇండోనీషియాలో తాను పుట్టి వర్తిత్వాన్ని కోరబోదనీ, బహుశా కోరనీకూడా ఈయన అన్నాడు.

డచ్చిమంత్రివర్గ సమావేశం

ఇండోనీషియన్ సమాధానాన్ని పరిశీలించటానికై ఈరోజు డచ్ మంత్రివర్గం సమావేశమైనది. ఈ సమావేశం రేపుకూడ జరుగుతుందని తప్ప వారిరికేమీ చెప్పటం లేదు.

పశ్చిమ బోర్నియో అధ్యక్షుడూ, తూర్పు ఇండోనీషియా ప్రధానిచేసిన సంయుక్త ప్రకటనలో తాము డచ్ ప్రతిపాదనలను సూత్రప్రాయంగా అంగీకరించామని తాత్కాలిక కేంద్ర ఫెడరల్ ప్రభుత్వ నిర్మాణం తమకు ఆమోదకరమే నని వీరన్నారు. కాని కొన్ని మినహాయింపులుమాత్రం చేసుకున్నారు. వారి వారి ఉద్దేశ్యాలను విడమరచి డచ్‌మంత్రివర్గానికి వీరు అప్పటికే స్పష్టంగా అర్జీలు పెట్టుకున్నారు.

"ప్రజాప్రతినిధులతో తక్షణమే కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలి"

మైసూర్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

బెంగుళూరు, జూలై 19: ప్రస్తుత మంత్రివర్గాన్ని తొలగించి వెంటనే ప్రజావిశ్వాసాన్ని పొందినవారితో, ఒక రాష్ట్రీయ ప్రభుత్వాన్ని నిర్మించ వలసినదని" మైసూరు సంస్థానకాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానంచేసింది. "దివాన్ ఏప్రిల్ 29-న చేసిన ప్రకటన ప్రకారం, కొత్త మంత్రివర్గాన్ని వెంటనే ఏర్పరచవలసి వున్నది. ప్రస్తుత మంత్రివర్గం కాంగ్రెసుకు విరుద్ధంగా పనిచేసింది. మొన్నటి ఎన్నికల్లో అనేక జిల్లాబోర్డు అధ్యక్షి ఎన్నికలను తన ఇష్టంవచ్చినట్లు తోసిపారేసింది. దీనివిషయమై సమగ్రమైన, స్పష్టమైన వివరణ జరగటం అవసరం."

ఎన్నికలు నిష్పాక్షికంగా జరగనప్పటికి 125 స్థానాల్లో 101 కాంగ్రెసుకు రావడం కొప్పవిషయమని కార్యవర్గం అన్నది.

హైఫా, జూలై 19: ఐక్యరాజ్య విచారణసంఘాన్ని సన్మానించేందుకు మునిసిపల్ కౌన్సిల్ ఏర్పరచిన సభకు నలుగురు అరబ్ సభ్యులూ రాలేదు. ఐతే మైనారిటీ మేయర్ మహా దేసాలా మాత్రం వచ్చాడు.

కొబ్బరి, కొబ్బరినూనె: ప్రభుత్వకంట్రోలు రద్దు

న్యూఢిల్లీ, జూలై 19: కొబ్బరి, కొబ్బరి నూనె ధరలపైనా రవాణాపైనా వున్న కంట్రోలు వెంటనే రద్దుచేయడానికి భారతప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రభుత్వ అసాధారణ గెజెట్‌లో ప్రచురింపబడింది.

వంటకు ఉపయోగించే నూనెలపైనా, నూనెగింజలపైనా కంట్రోలు రద్దుచేయాలని మార్చిలో ప్రభుత్వం నిర్ణయించింది. కాని అప్పట్లో ఈ కొబ్బరినూనె కొబ్బరిపిటిలో చేర్చబడలేదు. వివిధరాష్ట్రాల ప్రభుత్వాల అభిప్రాయాన్ని తెలుసుకొని కొబ్బరినూనె కొబ్బరి ధరలపైనా రవాణాపైనా కంట్రోలును రద్దుచేయడమా ఉంచడమా అనే విషయాన్ని తాత్కాలిక కేంద్రప్రభుత్వం అప్పట్లో నిర్ణయించింది. రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయం కంట్రోలు రద్దుకు సుముఖంగా ఉండడం వల్ల ఇప్పుడు పిటిపై కంట్రోలును వెంటనే రద్దుచేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

బొంబై-కలకత్తా మెయిల్ ప్రమాదం

బొంబాయి, జూలై 19: నిన్న బొంబాయినుంచి బయలుదేరిన కలకత్తా మెయిల్ నాలుగు-మన్మాడుల మధ్య పట్టాలు తప్పింది. ఇంజను, 8 పెట్టెలు పట్టాలు తొలిగినవి. కాని జనానికేమీ ప్రమాదాలు కలగలేదు.

ఇంకో ప్రమాదం

విక్టోరియా టర్మినస్ స్టేషనుకువస్తున్న ఒక లోకల్ రైలు వాడి హార్బర్ స్టేషనుదగ్గర ఒక ఇంజనుతో ఢీకొన్నది. లోకలు ఇంజనులోని డ్రైవరు కిందికి ఎలెక్ట్రిక్ మోటారు, మొదటి పెట్టెలో కొంతభాగమూ రెండో ఇంజను మందు భాగమూ నాశనమైపోయినవి. విచారణ జరుగుతున్నది.

విమాన ప్రమాదం

న్యూయార్కు, జూలై 19: కిరీయాలో మెయిరాన్ దగ్గర బలంతంగా దిగడానికి ప్రయత్నించి అమెరికా వాయుసేనవారి 'ఎక్స్' అనే విమానం పిల్లిమెంగి. అందులో 8 మంది ప్రయాణీకులూ, 7 గురు పసిపాపలూ చనిపోయారు.

చనిపోయినవారి పేర్లు

హెచ్. ఎ. బూతి గారు
జాయిస్ ఇ. బ్రాట్

ఆరోగ్యమును మరియు రాజమార్గము

Mepacrine-Boots

మలేరియాను జయించును



1. గృహిణి : ఆరోగ్యమయగేహమే ఆనందమయ గేహము.

2. నిదుర్వాహముగగాని, జ్వరముతో గాని యుండుటను నీవెన్నడు నోపవని నీకు తెలుసును.

3. మీ కుటుంబక్షేమమునకు మహాప్రబల శత్రువులలో - మలేరియా - యొకటి.

4. మలేరియాను జయించగల మెపాక్రైన్ - బూట్సుగోల్డ్‌టాబ్‌లెట్లను గురించి మీ డాక్టరు నడుగుము.

5. మీ వైద్యునినలహాననుసరించి అల్ప వ్యయముగల యీవిళ్లలు తీసికొంటే.

6. మలేరియా మీ గృహారోగ్యానందముల నెన్నటికి కదిలింపజాలదు.

మీ వైద్యుని దానిని గురించి అడుగుడు.
అందరు పెద్ద కెమిస్టులవద్ద దొరకును.

DISTRIBUTED BY
BOOTS PURE DRUG CO. (INDIA) LTD.
MANUFACTURED BY: BOOTS PURE DRUG CO. LTD. NOTTINGHAM, ENGLAND.

బాధపడవద్దు...సుఖజీవనానికి ప్రారంభింపుము

ట్రాండుమీదను సీసామీదను అవలి హ్యూలెట్సు మిక్శ్చర్ రిజిస్టర్డు ట్రేడుమార్కు గమనింపుడు.

చికిత్సహస్తగతమై యుండగా కడుపులో బలహీనతవల్ల బాధపడనవసరములేదు. అజీర్తి, కడుపుబ్బరము, పిత్తము, గుండెమంట, కడుపులోని జబ్బులకు హ్యూలెట్సు మిక్శ్చర్ (Hewlett's Mixture) అద్భుతమైన చికిత్సగా 80 యేండ్లనుండి పేరుగాంచి యున్నది. కడుపునొప్పి గలవారు భోజన సమయము ఆసన్నమైనపుడు భయపడెదరు. ఎందువల్లననగా, భోజనానంతరము, అజీర్తి, ఆల్సరు, కడుపుబ్బరములవల్ల యేర్పడే బాధలు మొదలు పెట్టును. ఈ కష్టమును నివారించుటకు హ్యూలెట్సు మిక్శ్చర్ (Hewlett's Mixture) ప్రత్యేకంగా తయారుచేయబడినది. దీనిని అందరు విశేషముగా వాడ చున్నారు. [illegible] బజారులోను, హ్యూలెట్సు మిక్శ్చర్ (Hewlett's Mixture) పేరుతో చేయబడియుండును.

హ్యూలెట్సు మిక్శ్చర్
4 ఔన్సులు, 10 ఔన్సుల సీసాలలో దొరకును.



శ్రేష్ఠమైన వస్తువులను విరివిగా అందజేయడంలోగల చిక్కులను తీర్చడానికి అనువైన ఒక కార్ఖానాను స్థాపిస్తున్నాము. అది దక్షిణభారతంలోని అట్టి కార్ఖానాలలో పెద్దదిగాను, భారతదేశంలోగల పెద్దవాటితో సరిసమానమైనదిగాను ఉండగలదు. ఈ యంత్రాగారంలో అన్ని రకాల లోహపు వస్తువులను-రేకులను, ఒత్తిడిచేతను, అల్లికద్వారాను తయారైన ఇనుప సామానులను, పోతపోసినవాటిని, కట్టడపు సామగ్రిని, బాసిటరీ ఫిట్టింగులను, తాళాలు మొదలగువాటిని, తోరిన నమూనాలలో, రకాలతలలో అందరికీ నచ్చేటట్లు తయారు జేయగలము.

ఈ పరిశ్రమలో ప్రత్యేకానుభవంగల సమర్థులు, చక్కని పద్ధతులలో సిద్ధపరచగలరు గనుక, అవన్నీ విరాకు చాలా సంతృప్తికరిస్తాయి. మా సామాగ్రిని సిద్ధపరచేవారు వస్తూత్పత్తిలో యంత్రానికి ముందున్న [illegible], కొత్త సరకును, కొత్త పద్ధతులను, సరికొత్త పరికరాలను, కొత్త పాకరకములను, లోహపు సరకుల కొత్త అవసరాలను గుర్తించి, అన్నిటికంటె శ్రేష్ఠమైనవని పేరుగాంచిన [illegible]టినే నిర్మిస్తాము. అందరికీ సరిసమానంగా పంచి [illegible] విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించబడును.

ప్రస్తుతము మాలు పంపకము కం[illegible] మీ కాన్ట్రాక్టులు లేదా సంస్థానములోని [illegible] రదభాగ్తు పెట్టుకొనవలెను.

అయిస్ లిమిటెడ్
మేడుమాపాలు

బ్రిటిష్ ఆధిపత్యానికి దేశవిభజన

సోవియట్ పత్రిక న్యూటైమ్సు వ్యాఖ్య

మాస్కో, జూలై 18: "విభజించి పాలించాలన్న సూత్రాన్ని కొత్తమార్గంలో ఉపయోగించి బ్రిటన్ భారతదేశాధిపత్యం నిలబెట్టుకోవాలని చూస్తోంది" అని సోవియట్ పత్రిక న్యూటైమ్సు బ్రిటిషువారి పథకంమీద ప్రధానపర్యాయం వ్యాఖ్యానిస్తూ ఉటంకించింది.

అపత్రిక ఇంకా ఇట్లా వ్రాసింది "విభక్త భారతదేశాని కివ్వదలచిన స్వాతంత్ర్యం ఇరాక్ శాల్వనిక స్వాతంత్ర్యం వంటిదే! ఈ పథకం ఆచరణలో!? వస్తే బాల్కన్ లమాదిరిగా భారతదేశంలో వివిధభాగాలలో ఎడతెగని పోరాటాలు జరుగుతూ ఉంటాయి."

ఈ పథకాన్ని అంగీకరించడంలో కాంగ్రెసు నాయకుల ఉద్దేశ్యాలనుగూర్చి ఆపత్రిక ఇట్లాఅన్నది.

"ఈ విషయాన్ని మనం భారతపత్రికలు మన కందిస్తున్న సమాచారాల ముఖంగానే ఆలోచించగలం. ఈ సమస్యనసాలనిర్ణయం లేకుండా అపరిష్కృతంగా విడిచిపెట్టడంకంటే ఏదో ఒక స్వాతంత్ర్యాన్ని అసంతృప్తితోనైనాసరే అంటనే స్వీకరించడం నయమని భారత రాజకీయ వర్గాలు భావించినట్లు తోస్తోంది."

భారతవర్తకులు, పెట్టుబడిదారులు, పరిశ్రమాధికారులు అధిక లాభాలకోసం తమాతపాలాడుతున్నారని ప్రకటిస్తూ ఆ పత్రిక ఇలా అన్నది.

"బ్రిటిషు సోల్జర్ల సహాయంతో ఈ పెద్ద లందరూ భారత కార్మికులను అణగద్రొక్కుతున్నారు. బ్రిటిషువారు వెళ్లిపోయినట్లయితే తమకష్టాలు ఎక్కువవుతాయని వీళ్లందరూ భయపడుతున్నారు. ఈ సాంఘిక కాఘాతాలు తప్పించుకునేటందుకు భారతవర్తకులందరూ భారత వ్యాపారం పంచుకోవడంలో బ్రిటిషు పెట్టుబడిదారులతో సమాధానపడడానికి సిద్ధంగా ఉన్నారు. భారతదేశ ప్రజాస్వామిక వర్గాలలోనూ, జనబాహుళ్యంలోనూ కాంగ్రెస్ పథ్యులలోనూ బ్రిటిషు నూతన పథకం తీవ్రవిరసనను పొందుతోంది. ఈ పథకం భారత సమస్యల నెంతమాత్రమూ పరిష్కరించడం లేదు. విదేశాధిపత్యంవల్ల రెండు శతాబ్దాలుగా దేశంలో పాతుకుపోయిన సాంఘిక దారిద్ర్యం, ఆర్థిక రాజకీయ వైజ్ఞానిక సంస్కార రాహిత్యం తొలగిపోయేటందుకు ఇందులో ఏవిధమైన ఆధారమూ లేదు.

ఈదేశ విభజన అత్యధికమయిన విషయాలలో కొత్త ఆటంకాలను తెచ్చిపెడుతుంది.

భారతదేశ భవిష్యత్తు

మాజీ భారత కార్యదర్శి ఎమెరీ నమ్మకము

లండన్, జూలై 18: "భారతదేశ ప్రజలు ఒండొరులతోను, మనతోను, ప్రపంచమంతటితోను, సఖ్యభావమునను, సుహృద్భావమునను వుండి స్వాతంత్ర్యము కొప్పతనము చేతను నూతన ఘట్టమును ప్రారంభించెదరని ఆశించుచున్నాను. బ్రిటిష్, భారత రాజకీయ వేత్తలు పరస్పర సహకారభావమున మెలంగి ప్రాచ్యప్రతీచ్యుల సంబంధముల చరిత్రలో నూతనమును, ఫలప్రదమును అగు అధ్యాయమును ప్రారంభించెదరని ఆశించుచున్నాను' అని మాజీ భారతకార్యదర్శి ఎల్. ఎస్. ఎమెరీగారు రాయల్ ఎంపైర్ సొసైటీలో ఉపన్యసించుచు చెప్పారు. లార్డు మౌంటుబాటను పథకమును ఆయన మెచ్చుకొనెను. ఈ పథకమును నిర్వచించుటలో మౌంటుబాటెను చాలా ప్రతిభ కనబరిచెనని చెప్పెను.

సరిహద్దులను నిర్ణయించునప్పుడును, సరిహద్దు రాష్ట్రములలో ప్రజాభిప్రాయము కనుగొనునప్పుడు దౌర్జన్యసహితమగు కలహములను వారించుట సులభము కాదని చెప్పెను, ఈ సమస్యలను పరిష్కరించ భారతనాయకులు సమావేశమగుటవల్ల సాధ్యాసాధ్యములను వారు గుర్తింపవచ్చునని, ఇంతవల్ల వారు పరస్పర సహకారమునకై యేర్పాట్లు చేసికొనవచ్చునని, దేశమును సంపూర్ణముగా విభజించుభావమును సైతము వారు పునర్విచారింపవచ్చునని చెప్పుచున్నాడు.

సంస్థానముల విషయమై ఎమెరీగారు ప్రసంగించుచు, సంస్థానములు రేపటోఒక భారత అధినివేశములో చేరవలెనని అధినివేశ ప్రతిపత్తి కోరవీలులేదని మౌంటుబాటను స్పష్టము చేసెనని చెప్పుచు జనమను ఫెడరేషనుగా చేరి, కొన్ని సంస్థానములు భారత యూనియనులో భాగములుగా నుండుటకు ప్రతిబంధకము లేదనుచున్నారు.

సింధుస్థానము, సంస్థానము బ్రిటిష్ కామన్‌వెల్తులో సంపూర్ణ స్వాతంత్ర్యము గల భాగములుగా రమ యాత్ర ప్రారంభించునని ఆయన చెప్పుచు ఈ స్వాతంత్ర్యముయొక్క స్వరూప స్వభావములను [illegible] బ్రిటిష్ కామన్‌వెల్తు సభ్యులుండి సేవగావుటకు [illegible] కాంక్షించుచున్నాడు. విభజనవల్ల భారతదేశములో దేవ్వడు రెండుభాగములు కలు పరస్పర సంబంధములలో విడిగుములుగా నుండవని, ఒకే కామన్ వెల్తులో అంతర్భాగములుగా నుండునని, వాని సంబంధములు గూడ ఒక కామన్ వెల్తులు మరియొక కామన్‌వెల్తు నుండు సంబంధములను పెంపొందించుటవలెనని ఆయన చెప్పుచున్నాడు."

భారత కామన్‌వెల్తు

భారతదేశము యిప్పటికైనను ఒక కామన్‌వెల్తుగా ఏకమగుటకు ప్రయత్నింపవచ్చునన మన్నాడు. భారతదేశము ఇదివరకైనా కావలెను. లేదా ఒక భాగము నుండి మరియొక భాగము పూర్తిగా చేరిపోవలెను. అను ఊహ సరికాదని చెప్పుచు బ్రిటిషు ఇండియాయందలి నూతన ప్రజాసత్తాకములు, రాజరికములు గల వివిధ సంస్థానములు ఒక ఫెడరేషనులోనికి వచ్చుట కష్టమనుచున్నారు. కామన్‌వెల్తులో యిట్లుగాక అన్ని భాగములు, వాని జనాభా యెట్టిదైనను, వాని విస్తీర్ణ మెంతదైనను, వానియందలి సంపద లెట్టివైనను సమాన ప్రతిపత్తిపై సమాన నివేశము కావచ్చునని, స్వేచ్ఛగా చర్చించి ఒడంబడికకు రావచ్చునని చెప్పుచున్నారు. భారతదేశమునందలి వివిధ భాగములకు ఆ నివేశ విధములైన బంధములుండుటచేత కామన్‌వెల్తు రకపు రాజ్యాంగైక్యము భారతదేశములో బాగుగా పనిచేయగలదున్నారు. ఈ దృష్టితో భారత రాజకీయ వేత్తలు చూచిన యెడల విభజన, త్రోసివేయ్యాట్లుచేయు సమస్యలు సులభముగా పరిష్కారమగునను చున్నారు. ఒకరాష్ట్రమును విభజింతురనుకొనుడు. అప్పుడు ఒక భాగములో నుండు లక్షోపలక్షల ప్రజలు తమమతము వారియెడల కల సానుభూతివల్లనో, ప్రాదేశికమగు అనురాగముల్లనో అపరభాగమునకు పోగోరవచ్చును. ఈ రెండు భాగములు సంపూర్ణముగా వేరైపోయిన యెడల తమకు యిష్టములేని ప్రాంతములో జీవనివసింపవలసివచ్చును. లేదా వారు వెళ్లవారైపోవలెను. కామన్‌వెల్తు సంబంధమున్న యెడల వారిచ్చట నుండురో ఆచ్చట పౌరులయ్యెదరు అని ఆయన చెప్పెను.

సైన్య విభజనము

దేశమును విభజించిన యెడల సైన్యమునుగూడ విభజింపవలసివచ్చునని చెప్పుచు భారతదేశము కామన్‌వెల్తుగా మన్నయెడల [illegible] సమష్టి అధికారవర్గము (జనరల్ స్టాఫ్) అందరికీ ఒకే విధమైన శిక్షణము వుండవచ్చునని, ఒక సర్వీసువారు మరియొక సర్వీసులో చేరు అవకాశముగూడ వుండునను చున్నారు.

ఇట్టులే ఆర్థిక విషయములలోగూడను. విభజన సంపూర్ణముగా జరుగునెడల రెండు భాగములకు ప్రత్యేక సుంకముల విధానం, రాకపోకలు, చలామణి పద్ధతులు వేరువేరుగా నుండవలసివచ్చును. దేశసౌభాగ్యమున కిది కొడ్డలిపెట్టుగా నుండును. అందరు ఒకే కామన్‌వెల్తులో సభ్యులుగా నున్నయెడల సుంకములు, రాకపోకలు, ఇరిగేషను, శాస్త్ర పరిశోధన మున్నగు విషయములలో ఉభయులు పరస్పరాభిమానముగూడ ఒడంబడికలు చేసికొనవచ్చును అని ఎమెరీగారనిరి.

ముందు చేయవలసిన పనులను చక్కబెట్టిన తరువాత భారతరాజకీయ వేత్తలు బ్రిటిషు కామన్‌వెల్తులో అంతర్భాగముగాకాని, వెలుపలగాని యిట్టి భారత కామన్‌వెల్తు నేర్పరుప కృషి చేసెదరని ఎమెరీగారు ఆశించిరి.

కావలెను

చౌకరకపు సిగరెట్లు, విప్పుపెట్టెలు, సబ్బులు, తలనూనెలకు ఏజెంట్లు కావలెను. మచ్చులకు, మరకులకు, 1947-వ సంవత్సరపు ఉచితక్యాలెండరుకు వ్రాయుడు:
FEDERAL INDUSTRIES,
No. 330, Lahore. 2 (2-33)

కావలెను

మదరాసు ప్రెసిడెన్సీలో సబ్ ఏజెన్సీల యస్టాబ్లిషుమెంటులకు మెట్రికులు, నాన్ మెట్రికులు కావలెను. వివరములకు: The Indo Finance & Transportation Corporation, Delhi

స్టూడెంట్ కిట్ కొరకు పిల్లలకు పెద్దలకు పోషణకరమైన ఆహారము.
సోల్ ఏజెంట్లు:
జైహింద్ మెడికల్ స్టోర్సు, గవర్నమెంటు సిరి.

AIDS TO RECOVERY

కోలుకొనుటకు సహకారులు



వారరసుమంచి-ఇళ్లలోగా ఆస్పత్రులలోను, హృదయపరిమళములు, రోగులను స్వస్థపరచుటకు, రోగము నుండి కోలుకొనుటకు, తోడ్పడుచున్నవి.

మంచిరకపు, అల్పధైర్యపరబ్బరుతో తయారుచేయబడి యివి నాణ్యమునకు, మన్నికకూ, పూచీ యీయబడినవి.

★

మూపద్ద నున్నవి: రబ్బరు గుడ్డ - చేమ్మెళ్ళ సీసాలు - మంచుగడ్డ సంచులు - గాలి పెట్టెలు - దిండ్లు - గాలి చుట్టలు - కుషన్లు - సర్జికల్ కేరోడాగులు - సర్జికల్ ఆప్రనులు - రబ్బరు బ్యాండింగులు వగైరా.

BENGAL WATERPROOF
CALCUTTA - NAGPUR
BOMBAY
★

హెడ్డాఫీసు: 32, విడియట్ రోడు, కలకత్తా.



అసహ్యకరమైన మొటిమలు ముఖంపై ముఖంపొందాన్ని నూన పూసుటయు. స్వాతివారి పింపిల్‌క్యూర్‌తో ఎరిపివేయుము. దుమదరొక్కలు, మచ్చలు మొదలైన వాటిని పోగొట్టి స్వాతివారి సౌందర్యాన్ని పెంచికొనండి.

PIMPLE Cure

SWATHI PRODUCTS, LTD.
MADRAS.

దక్షిణ ఇండియాకు లీవ్ ఏజంట్లు:
ఎయిర్, స్టీమర్ అండ్ జనరల్ ఏజన్సీస్ లిమిటెడ్, మద్రాసు.



దాదాపు 68 సంవత్సరాల పేరు పొందిన

రాణిమార్కు పెంకులు

మాత్రమే వాడండి
మీ ఇంటికష్టు భద్రంగా ఉంటుంది
పూర్తివివరములకు

కాలికట్ టైల్ కంపెనీ
పెరోక్ (దక్షిణమలబార్)

అన్నిచోట్లను ఏజంట్లు కలరు.



ఇది
కన్నాంబయొక్క
లక్సుటాయిలెట్ సబ్బుతో
నిత్యమూ చేసే సౌందర్య సాధన

లక్సుటాయిలెట్ సబ్బు యొక్కసుగుణ బాగాతెప్పించి నా దర్శములనికి నెమ్మదిగా అడుముకొనెదను...

LUX
TOILET SOAP

సినిమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

పిమ్మట సురుగంతయు స్వచ్ఛమైన బన్నెళ్లతో కడుగుకొనెదను...

ఆపరున మృదువైన తువ్వాలుతో తడిపాపునట్లు నెమ్మదిగా ముఖమును ఒత్తుకొనెదను

తనమనోహరమైన చర్మము మృదువుగను మచ్చలు లేకుండగను వుండుటకు తగినసంరక్షణ కావలయునని కన్నాంబకు తెలియును. మీరుకూడ మీచర్మమునకు నిత్యము సాధన చెయ్యదగా? ఈసులభమైనట్టి సౌందర్య సాధనను 30 దినములు మీరే యత్నించి చూచుడు — తనుసున్నితమైన తెల్లని సబ్బు యొక్క చల్లదనము నిచ్చు పరిమళమునకు మీరెంతయో ఉల్లసనెందరు. మరియు దానియొక్క దారాళమైన సురుగు మీచర్మమును పరిశుద్ధపరుచును స్వచ్ఛముగను ప్రకాశవంతముగను వుంచును. మీచర్మమునకు కావలసిన రక్షణ నీయుడు — లక్సు టాయిలెట్ సబ్బుతో సరిసమానసౌందర్య రక్షణ నొసంగుడు.

LTS. 152-710-40 TL

LEVER BROTHERS (INDIA) LIMITED

మేలైన జీవితమును గడుపుటలో సహజగ్రహణశక్తి గల పారశీకులు నిత్యజీవితములో టీ అత్యావశ్యకమైన పానీయ మని చాలకాలమునుండీ అవలంబించుచున్నారు.

బ్రూక్ బాండ్ టీ తాజాగా నుండబట్టి ప్రతియొక పారశీక గృహములోను గౌరవస్థానమును వహించి యున్నది. ఈ గొప్ప ఉపఖండమందలి అన్ని ప్రదేశములయందువలె ఇచట కూడా కాననగును.

బ్రూక్ బాండ్

రెండాకులు ఒక మొగ్గ.

క్యాటలాగు ఉచితము ! క్యాటలాగు ఉచితము !!

ఒరిజినల్ రంగూన్ వెంకటేశ డైమండ్లు

&

జేబీ స్పెషల్ డైమండ్లు

అందరు షరాఫ్ వర్తకులవద్ద దొరకును.

ప్రొప్రయిటరు: వి. నంబినాయుడు,

షరాఫ్ మర్చెంటు,

పెద్ద బజారు - తిరుచినాపల్లి.

N, B:- జాబులు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయవలయును.

ప్రీమా

5,00,000 కండెలు — గట్టిదనమునకు, సమ్మకమునకు యెక్కువ పరీక్ష — 80 నెంబరు వరకు.

చేయబడి మధుర మిల్సు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి.

మధుర మిల్సు కంపెనీ లిమిటెడ్.

మిల్లులు

మధుర, ట్యూటికొరిన్, అంబాసముద్రము

మేము సప్లయి చేయునవి

నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.

మేము నేత నేయము.

మా ప్రత్యేకతలు:

ఒంటినూలు - జంట నూళ్లు - చీజ్ యారన్సు

పడుగునూలు - కోఆయారన్ - కార్డుయారన్

కోంబ్డుయారన్సు - వగైరా.

మన ఏజంట్సు:

మెసర్సు ఏ. అండ్ ఎస్. హార్వే లిమిటెడ్,

మదరాసు.

ప్రస్తుతము నూలు పంపకము కంట్రోలు చేయబడినది. నూలు అవసరములకు మీ రాష్ట్రము లేదా సంస్థానములోని టెక్స్టయిల్ కంట్రోలు అధికారులకు దరఖాస్తు పెట్టుకొనవలెను.

మాదిగలకు ఊరేగింపు హక్కు

బళ్లారిజిల్లా మేజస్ట్రేటు తీర్పు

బళ్లారి, జూన్ 16: హొలహర్వి గ్రామంలో మాదిగలు ఒక పెండ్లి ఊరేగింపును పంచరలతో చెయ్యరాదని 144 సెక్షన్ క్రి. ప్రొ. కో. క్రింద ఆలూరు సబ్ మేజస్ట్రేటుగారు లోగడ కావించిన వుత్తరువుపై వచ్చిన అప్పీలుపై తీర్పు చెప్పుచు, బళ్లారిజిల్లా మేజస్ట్రేటుగారు ఊరేగింపు హక్కు మాదిగలకు లేదని ఎక్కడా నిబంధనలేదు కావున, సదరు పెండ్లి వూరేగింపు యీనెల 22 వ తేదీన తగిన పోలీసు బందోబస్తుతో జరిగించుకొనవచ్చునని ఉత్తరువుచేసిరి.

హొలహర్విలో మాదిగల పెండ్లి ఊరేగింపు జరగరాదనీ, అట్లు జరిగిన పక్షాన్లలు మూలలను ప్రతిఘటింతురు కాన శాంతికి భంగ మేర్పడుననీ సబ్ మేజస్ట్రేటుగారి ఉత్తరువు. మాదిగల పరంగా కె. నరసింహశాస్త్రిగారు, వకీలు అప్పీలు చేసిరి.

రహదారిలో పోవుటకు ప్రజానీకములో ప్రతివానికి హక్కున్నదనియు, మాదిగలు ఊరేగింపుతో పోరాదని ఏ నిబంధన, లేదనియు, సబ్ మేజస్ట్రేటు నిషేధపుటుత్తరువు. 7 వ తేదీతో అంతమైనన, యీ నెల 22 వ తేదీ సాయంత్రం 3, 4-30 మధ్య తగిన పోలీసు బందోబస్తుతో మాదిగలు సక్రమముగా ఊరేగింపు జరుపుకొన వచ్చునని యు జిల్లామేజస్ట్రేటుగారైన కె. యల్. అనంతరామన్ గారు వ్రాసిరి. (స్వ వి.)

బళ్లారి స్టోర్సులో పాల డబ్బాల దొంగతనం

కాఫీహోటళ్లలో 93 డబ్బాలు దొరకుట, 11 మంది అరెస్టు

బళ్లారి, జూన్ 16: బళ్లారి జిలా సెంట్రల్ కో-ఆపరేటివు స్టోర్సులో 128 పాలపొడి డబ్బాలు దొంగిలింపబడినవని వచ్చిన ఫిర్యాదుపై, బ్రూసుపేట పోలీసు వారు నిన్న ఇక్కడ కాఫీహోటళ్లను సోదాచేసి 93 టిన్నులను పట్టుకొన్నారు. 11 మందిని అరెస్టుచేశారు. ప్రతి డబ్బా కిస్సవాయిల్ డబ్బాఅంత సైజు వుండి, 25 పౌనులు తూకమున్నది. 123 డబ్బాల ధర రూ 3,000 లట.

పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టరు సయ్యద్ రహిమాన్ సబ్ఇన్స్పెక్టరు ఏం. తిరుపాలు [illegible] స్వంతదార్లు ఇళ్లనూ సోదా చేశారు. అరెస్టయిన 11 మందిలో 8 మంది కాఫీ హోటళ్ళ స్వంతదార్లు. టి. వెంకట రమణప్ప అను స్టోర్సు పూర్వపు గుమాస్తా కూడ కలడు. హోటలు స్వంతదార్లు నుజామీనుపైన వదిలిపెట్టారు. సెక్షన్ 120 బి, 381 ఇం. పీ. కో, ప్రకారం కేసు రిజిస్టరు చేయబడెను.

పట్టుకొన్న 93 డబ్బాలను నేడు సబ్ మేజస్ట్రేటు కోర్టులో పోలీసువారు హాజరు చేయుచున్నారు. (స్వ. వి.)

బళ్లారిజిల్లాలో సారాయి దొంగతయారు

ఆదోని, జూన్ 18: బళ్లారి అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ బి. సుబ్బారావు గారు ఈనెల ప్రారంభంలో 10 రోజులు ఆదోని, ఆలూరు తాలూకాలలోని వల్లూరు, హొల్వి, బంటనహాళ్లి, పెద్ద హరివాణం, అప్పరిగ్రామాలకు సిబ్బందితో వెళ్లి మూడు 30 గాలన్ల వంటసారాయి, అజాపతు సామానులతో 24 కేసులు పట్టుకొన్నారు.

డిస్ట్రిక్టు ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ కేణుగోపాలసింగుగారు నిన్న సాయంకాలం ఆలూరులో 5 గాలన్ల సారాయి పట్టుకొన్నారు. ఈ ఉదయం ఎమ్మిగనూరులో 2 కేసులు పట్టుకొన్నారు.

ఈ రెండు తాలూకాలలో ఈ వ్యాపారం విరివిగా సాగుతోంది. దీనిని అరికట్టడానికి సిబ్బంది ఎక్కువ కావాలనీ, ప్రత్యేకం ఒక మేజస్ట్రేటు అవసరమనీ, ఇతర ప్రాంతాలకువలెనే తాగివచ్చినవారిని శిక్షించుటకు వీలుగా చట్టం సవరించాలనీ కాంగ్రెస్ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు. స్వ వి.

నూలు లేక చేనేత పారిశ్రామికుల అవస్థ

మంగళగిరి, జూన్ 17: ఇచ్చట ఈ చుట్టుప్రక్కల రెండు నెలలనుంచి మిల్లు నూలు సప్లయి సరిగా లేకపోవుటవల్ల చేనేత పారిశ్రామికులు, చాలా యిబ్బంది పడుచున్నారు. అసలు రేషను డిపోలో బియ్యం దొరకకుండా వుండుటవల్ల, బ్లాక్ మార్కెటులో కొనవలసి వచ్చుచున్నది. దీనికితోడు నూలు లేనందువల్ల చేతపని లేదు. కూలివల్ల జీవించే చేనేత పారిశ్రామికుల అగచాట్లు చెప్పవలసినకాదు.

ఈ విషయాలు జిల్లా అధికారులకు నివేదించుటకు స్థానిక చేనేత కాంగ్రెసు వారు ప్రయత్నించుచున్నారు. (స్వ. వి.)

ధాన్యము నెక్కువగా సేకరింపుడు

గవర్నరు హితవు

సేలం, జూన్ 17: "మన రాజధాని ఆహారక్షామతియే మనకు ప్రధానసమస్యయై యున్నది. రాష్ట్రప్రజలకు కావలసిన ఆహారధాన్యములను సేకరించి ప్రస్తుత ఆహారకొరత తీరునట్లు ప్రయత్నపడవలసిన బాధ్యత అందరిపై కలదు. మీరు సాధ్యమైనంత ఎక్కువగా ధాన్యమును సేకరించుటకు ఉద్యుక్తులు కావలెను. గ్రామాలకు నిర్ణయమైన గరిష్టపరిమాణము వచ్చినంతమాత్రంతో సంతృప్తిపడరాదు. దానిపై ఎంత ఎక్కువగా వసూలుచేయు వీలుకో అంత ధాన్యమును ప్రోగుచేయుతలపెట్టుడు. అలాచేస్తేతప్ప మనమీ గడ్డు రోజులను దాటలేము. మీ గ్రామ ఆహార సంఘము ధాన్యసేకరణ కృషియందు బాగా తోడ్పడుచున్నదని తెలుసుకొనుటకు నాకు సంతోషముగనున్నది. ఇదే ప్రకారం మీరు ఎక్కువ ధాన్యమును సేకరించుటకు ప్రయత్నిస్తూ ఉండవలెను. ప్రజలు మనఃపూర్వకముగా తమకద్ద నిలువయుండే ధాన్యము నిచ్చి సహకారము జూపుదురని ఆశిస్తున్నాను" అని మదరాసు గవర్నరు సర్ శ్రీప్రకాశాల్లు నైగారు పత్నీ సమేతంగా యీ దినం సేలమునకు 9 మైళ్లలో నున్న కారీపట్టి గ్రామంలోని రేషనుషాపును తనిఖీ చేసినపుడు ధాన్య సేకరణాధికారులకు హిత వొసగినారు.

గవర్నరుగారు యీ గ్రామంలో పోలీసుస్టేషనును ఒక చాకలివాని యిల్లును, ఒక మధ్యతరగతి గృహస్థుని యిల్లును, దర్శించి గ్రామవాసులు చాలావరకు సుభిక్షముగా నున్నారని తెలియవచ్చినందుకు సంతోషం తెలిపిరి. హరిజనుల వాడను కూడా దర్శించిరి. అక్కడ హరిజనులు రేషనుషాపు వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని గావించిన విన్నపము విషయమై కలెక్టరుగారిని చర్య తీసుకోమని కోరిరి.

లేడీ నైగారు యీ గ్రామంలోని బడిని ఒక అద్దకపు కర్మాగారమును మాచిరి. అక్కడినుండి గవర్నరుగారు యింకో గ్రామవాసుల స్థితిగతులను అరసిన తరువాత సేలం స్టేషనుకు తిరిగివచ్చిరి.

అనంతరం లేడీ నైగారు ప్రసూతి చికిత్స, శిశు సంరక్షణశాలను గవర్నమెంటు ఆసుపత్రిని తనిఖీ చేసిరి. స్వ. వి.

చల్లపల్లి ఎస్టేటు గ్రామాల రైతులు

బెజవాడ, జూన్ 17: జిల్లాలో కౌలు రైతుసంఘములు యీక్రిందిరీతిగా ప్రకటించుచున్నవి.

కమ్యూనిస్టుల ప్రోద్బలంచే కిసానులు జమీందారుగారి భూములను దౌర్జన్యంగా ఆక్రమించుచున్నారనిపత్రికలలో వార్తలు ప్రకటింపబడెను. ఈ ఎస్టేటుగ్రామాలలో జరుగుచున్నదాని కిది ప్రత్యక్షవిరుద్ధమైన వార్త. రైతులహక్కు రక్షణచట్టము 1946 సం॥లో ప్రకటింపబడిన నాటినుండియు భూములలోనుండి రైతులను తొలగించుటకు జమీందారులే దౌర్జన్యము చేయుచున్నారు. వాటిని జమీందార్లు అమ్మివేయుచున్నారు. వాటికి బదులుగా పొరంబోకులను గ్రామకంఠములను రైతులకు ఇస్తున్నారు. ఈభూములను అమ్ముటకు జమీందారుకు హక్కులు లేవు. జమీందారీలు రద్దుఅయ్యేలోగా వీలైనంత వరకు యీఆస్తులను నగదుగా మార్చుకొనయత్నించుచున్నారు. అటువంటి విక్రయములు చెల్లనేరవని రెవిన్యూమంత్రి హెచ్చరించుచుండినను జమీందార్లు లక్ష్యం చేయుటలేదు. భట్లపెనుమర్రు, నిడుమోలు, కాజ, యీతలేపు గ్రామాలలోని రైతులు ఆచటిభూములను జమీందారు అమ్ముటకు వీలులేకుండా ప్రతిఘటిస్తున్నారు. పెదపూడిలో 6 యకరాల పొరంబోకును అక్రమం అంచయ్యకు జమీందారు అమ్మివేసెను. గాంధేటి పడకభూములలో 80 యకరాలు చాంపాలెంలో అమ్మిరి. మరొక 40 యకరాలను కూడా జమీందారు ఆక్రమించి అమ్మివేసెను. జమీందారుగారు యివన్ని తమ సొంత కమతంభూములనియు తాను ఏలంవేసి అమ్ముకోగలననియు వాదించుచున్నాడు. కాని యివి రైతాధీనభూములు. కిసానులే చాలా హద్దుమీరి ప్రవర్తిస్తున్నారని జమీందారు చాటించుచున్నారు. ఈ ఆక్రమచర్యలవల్ల వ్యవసాయం స్తంభించియున్నది. వందలకొలది రైతులను కోర్టులచుట్టు తిప్పుచున్నారు. కిసానుల హక్కులను పరిరక్షిస్తూ కృష్ణాజిల్లా కిసానుకాంగ్రెసకమిటీ తీర్మానము చేసినది. ఈవిక్రయములన్నింటిని చెల్లకుండనిగా మద్రాసుగవర్నమెంటు ప్రకటించవలెను. ఇగమంగు ఇట్టి విక్రయాలు జరుగకుండా నిషేధించవలెను. గవర్నమెంటువారే కిసానుల సాయముతో యీ భూములను సాగుచేయించవలెను. చల్లపల్లి ఎస్టేటును కోర్టుఆఫ్ వార్డ్స్ క్రిందకు తీసికొని గవర్నమెంటువారే స్వకపోషణను నిర్వహించవలెను అని కిసానులు కోరుచున్నారు.

అల్లూరి సూరన్న హత్య కేసు

హైకోర్టులో అప్పీలు విచారణ

చెన్నపురి, జూన్ 19: కొవ్వూరు తాలూకా అన్నదేవరపేట వాస్తవ్యుడు, భాగ్యవంతుడు అయిన అల్లూరి సూరన్నగారిని 1946 జూలై 28 వ తేదీని హత్య చేసి, నేర నిరూపణమును దుర్ఘట మొనరించుటకు శవమునకు బరువైన రాళ్లుకట్టి గోదావరినదిలో పారవేసినారనే నేరముల క్రింద శిక్షితులైన తన్నీరు బాపన్న, తన్నీరు సూరన్న, తన్నీరు రాయలయ్య, తన్నీరు దొరన్న, కొరారు సుబ్బారావు, వర్ధనపు నంటి చేసిన అప్పీలుపై నిన్న హైకోర్టులో విచారణ ప్రారంభమయింది.

ఏలూరు సెషన్సుజడ్జి కేసును విచారించి 1947 మార్చి 20 వ తేదీని బాపన్నకు యావజ్జీవ కారాగారవాసశిక్ష, మిగతా అయిదుగురకూ ఉరిశిక్ష విధించిరి. అయిదుగురు గత జూలై 28 వ తేదీ రాత్రి ఇరుగు పొరుగు ఇళ్లన్నిటి ద్వారములకూ గొళ్లెములు పెట్టి సూరన్నగారి మేడపైకి త్రాళ్ల సహాయంతో ఎక్కి వారిని గొంతుపిసికి చంపివారని ప్రాసిక్యూషన్ నివేదించింది తరువాత నేరస్థులు తమపై నేరము నిరూపించబడకుండా చేయుటకు శవమును ఒక కాండెమ్నబండిలో పక్కిలంకరేవుకు కొనిపోయి బరువైన రాళ్లను మెడకు కాళ్లకు వ్రేలాడగట్టి గోదావరిలో పారవేసినారట.

హత్యకు సంబంధించిన వ్యవహారము నంతనూ తన్నీరుబాపన్న నడిపినాడేగాని హత్య ప్రక్రియలో పాల్గొనలేదట. నిందితులలో తన్నీరు సూరన్న, రాయలయ్య, దొరన్న బాపన్న కుమారులు. వీరందరూ అల్లూరి సూరన్నకు బంధువులు, కమ్మవారు. చంటి మాల కులానికి చెందినవాడు. హత్యలో పాల్గొనిన దొరగాడు అను మాల కులస్థుడు 1946 ఆగస్టు 3 వ తేదీని సబ్ డివిజనల్ మజిస్ట్రేటు నడ్డకు వెళ్ళి స్వయంగా అరెస్టయినాడు. తాను హత్యలో పాల్గొనినట్లు అంగీకరించి సర్వ వృత్తాంతమును తెలియపరిచినాడు. అందువల్ల పోలీసువారు అతనిపై కేసుపెట్టకుండ అప్రూవరుగా ఉంచిరి. ముద్దాయిల తరపున యస్. సోమసుందరం, రాజమాణిక్యం, పి. కైలాసం, ఓబులరెడ్డి, మొదలగు వారును ప్రాసిక్యూషన్ తరపున వి. యల్. ఎతిరాజ్ గారును వాదించుచున్నారు.

కేసు విచారణ నేడుకూడా జరిగింది. తీర్పు వాయిదాపడింది.

సేవాదళ ఉద్యోగుల శిక్షణ కేంద్రం స్నాతకోత్సవం

పలాసా, జూన్ 18: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ సంఘంవారు నిన్న నిక్కడ సర్దార్ గౌతులచ్చన్నగారి అధ్యక్షతను సమావేశమై, ఇటీవల ఇక్కడ నిర్వహింపబడిన సేవాదళోద్యోగుల శిక్షణ కేంద్రం స్నాతకోత్సవం 28, 29 తేదీలలో జరుగుటకు నిశ్చయించారు. స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించేదుకు శ్రీ ఎస్. జి. రంగాచారీ, స్నాతకోపన్యాసం ఇచ్చేందుకు శ్రీ ప్రకాశంపంతులు గారినీ, ప్రారంభోపన్యాసం ఇచ్చేడానికి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారినీ ఆహ్వానించారు. ఇందుకు సన్నాహాలు చురుకుగా జరుగుతున్నాయి సేవాదళకేంద్రం ఆంధ్రదేశపర్యటన జూలై 1-న ప్రారంభ మవుతుంది. ఇందు నిమిత్తం రైలుపెట్టె ఒకటి రిజర్వు చేసుకొన్నారు.

రామాపురంలో అగ్నిప్రమాదం

గుడివాడ, జూన్ 17: ఈ తాలూకా రామాపురం గ్రామములో మొన్న మధ్యాహ్నము సుమారు 100 ఇండ్లు పరశురామ శ్రీతి అయిన దాదాపు అన్ని హరిజనులవే. ఇళ్ళతోబాటు పురులు, సామానులు కూడా నష్టమైనవి. నిరుపేదలైన వారు కట్టుబట్టలతో ఇవతలికివచ్చారు. ప్రభుత్వము, హరిజనసేవాసంఘము సహాయము చేయవలసివుందని తా. కాం. అధ్యక్షుడు ఈశ్వరగంటి లింగయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాంగ్రెసు యువజన సేవాసంఘ స్థాపన

మిట్టపైనారుళ్ళపాడు, జూన్ 17: నిన్నను ఈవూళ్లో కాంగ్రెసు యువజన సేవాసంఘము స్థాపించబడినది. ఐపతి నాగోజిరావుగారి అధ్యక్షతలో గన, కన్నం కృష్ణమిర్శగారని ఉపాధ్యక్షులు గన, ఐ. తి సుబ్బారావుగారిని కార్యదర్శిగను జి. వెంకటకృష్ణను కెట్టిగారిని సహాయకార్యదర్శిగాను ఎన్నుకొనిరి.

ఈ సందర్భములో సభకు ఎ. అచ్యుతనాయుడుగారు అధ్యక్షత వహించిరి. టి. యమ్. వెంకట్రాయుల విద్యా గ్రామ పునరుద్ధరణములను గురించి యు. సి. నరసయ్యగారు పథకములవలని లాభములను గురించియు ఉపన్యసించిరి. అధ్యక్షులు కాంగ్రెసు పట్టు పూర్వోత్తరములను, దాని సేవను, దాని ఆశయములను గురించి ముచ్చటించిరి, జాతీయగీతముతో సభముగిసెను.

DJK 6189



లూకాస్

చిరకాలం మన్నుతుంది

కొద్దిగా మాత్రమే దొరుకును

లూకాస్ ఇండియన్ సర్వీసు లిమిటెడ్

బొంబాయి: 15, న్యూ స్టీల్ హౌస్ రోడ్డు, ఫోను: 23301

కలకత్తా: 46, చౌరంగీ స్ట్రీట్, ఫోను: Cal. P. K. 2576-7

మద్రాసు: పతులాస్ రోడ్డు, మౌంటు రోడ్డు, ఫోను: 46941

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తరపున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటా, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన మరతులపై ఏజంట్లు కావలెను.

వివరములకు

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటి లిమిటెడ్.

మద్రాసు ప్రెసిడెన్సీకి చీఫ్ ఏజంట్లు:

మెసర్సు ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు, బాంబే మ్యూచుయల్ బిల్డింగు, 378 వైనాబజార్ రోడు, మదరాసు.

మైసూరు, కూర్గుకు చీఫ్ ఏజంట్లు:

ఇన్స్పెక్టర్ ఆఫీసు, 172-173 నరసింహరాజరోడు, బెంగళూరు సిటి.





నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు

ఇవి నిస్సంకోచమైన భద్రతకలవి. వడ్డీకి, పెట్టుబడి ధనానికి ప్రభుత్వహామీ కలదు. 12 సంవత్సరములలో వీటి విలువ 100-కి 50 వంతులు పెరుగును. పెట్టుబడిచేయు ఒక్కొక్క రూపాయ రూ 1-8-0 అగును. ఇది గవర్నమెంటు పత్రములమీద ఇవ్వబడు అత్యధిక వడ్డీ.

వచ్చే వడ్డీమీద ఇన్కంటాక్సు కట్ట నవసరంలేదు.

కొద్ది మొత్తములను దాచుకోగలవారు 1 రూపాయకు, 8 అణాలకు లేక 4 అణాలకు సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును.

సర్టిఫికేట్లు, స్టాంపులుకూడ పోస్టాఫీసులలోగాని, (గవర్నమెంటువారిచే నియమింపబడిన) అధికారముపొందిన ఏజంటు వద్దగాని, సేవింగ్సు బ్యాంకులలో దొరుకును.

అనేకసంవత్సరాలుగా భారతనారీమణులకు విశ్వసనీయంగా సేవచేసి, లోతైన పూర్తిగా ఆదరపడదగినవగ కార్బోలియ ఔషధమనే ప్రతిష్ఠ నార్జించి స్థిరపరచుకొన్నది.

లోతైన వాడితే మంచి ఆరోగ్యమూ బలమూ కలిగిరుతుంది.

కేసరికుటీరము లిమిటెడ్,
మద్రాసు 14.
ఒరిస్సా, సెలూన్ డొమినియన్సు, ఆంధ్రజిల్లాలు
తమిళనాడులకు ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు,
బరంపురం, సికింద్రాబాదు, బెజవాడ, మధుర.

వుండినది వుండు-పట్టుగా ధ్వని



రేమన్డ్

ఇంగ్లండులో తయారయింది.

అత్యాకర్షకమై నిర్మితమైన రేడియో

5 వాల్వులు — ఆల్ వేవ్ — మూడుబ్యాండ్లు 18.5 మొదలు 47, 45—150 మరియు 190-580 మీటర్లవరకు.

రేవులలోగల కొనుగోలుదారులకు ఖరీదు:

మాడెల్ F. 14 D ఎసి/డిసి రు 390
మాడెల్ F 15 D ఎసి రు 390

వాల్యూం కంట్రోలు అనుగుణబడిన రేమన్డు ఎక్స్ కెస్టన్ లౌడ్ స్పీకరు అనేక స్థలములనుండి రేడియో ప్రోగ్రాములను వినిపించుటలో మీకు సహాయపడును, పెద్దకుటుంబమునకు అదర్శప్రాయమైనది ఖరీదు రు 75.

సోల్ ఏజంట్లు:

స్టాల్ మిక్ లిమిటెడ్.
పో బా. 794. — బొంబాయి 1

మా ప్రాతినిధ్యము లేని జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను. ఈ వ్యాపారమున ఉండి, మా అధికారముపొందిన డిస్ట్రిబ్యూటర్లుగా పనిచేయదలచినవారు క్రింద తెల్పిన వారికి వ్రాయగోరెదము. స్టాల్ మిక్ లిమిటెడ్, పోస్టుబాక్సు 794, బొంబాయి 1.





నవ యౌవనశక్తిని తిరిగి సంపాదించండి

యౌవ్వనశక్తిని తిరిగి పొంద జీవిత సౌఖ్యం అనుభవించాలంటే ప్రఖ్యాత కాయకల్ప నిపుణుడైన డాక్టర్ ఎ. జి. వాల్‌ను సంప్రదించండి. మీరుగాని, మీ వారుగాని నరముల దౌర్బల్యము, ఆరోగ్యభంగము, శక్తినష్టము మొదలైన రోగాలవల్ల బాధపడుతుంటే వెంటనే బోంబే హాస్పిటల్ (మన్నడిగద్ద) 1/71, బ్రాడ్వే, జి. టి మదరాసులోగాని, 232, హారన్ బీరోడ్డు, బొంబాయి 1, లోగాని, చికిత్సపొందండి ఆదివారాల్లో ఉదయం 8 మొదలు 12 గంటలవరకున్ను మిగతా రోజుల్లో ఉదయం 8 మొదలు 12 గంటలవరకున్ను సాయంత్రం 5 మొదలు 7 గంటలవరకున్ను ఆస్పత్రి తెరచివుంటుంది. జవాబుకు తపాలు బిళ్లలు పంపవలయును.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు : మద్రాసు.

బ్యాంకు హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను 3 నెలలకు రు 10,000 లు, అంతకుమించిన మొత్తములకు క్రింద తెల్పిన వడ్డీరేటుకు సీజన్ డిపాజిట్లు యిప్పుడు స్వీకరింపబడును.

3 నెలలకు సాలుకు $2\frac{1}{4}$%

ఎన్. గోపాల అయ్యర్,
కార్యదర్శి.

రు. 500 బహుమతి

1. వశీకరణ యంత్రము:— ఈ యంత్రమును ధరిస్తే శత్రువులు గూడా వశులగ దురు ఖరీదు, వెండిది రు. 8/- అచ్చమైన బంగారం రు. 10/- రాగిది రు. 2/-

2. లక్ష్మీయంత్రము:—దుష్టగ్రహములను తొలగించి నిరుద్యోగులకు ఉద్యోగాన్నీ, ఉద్యోగస్థులకు ప్రమోషను, వ్యాపారంలో లాభము, లాటరీలో విజయము మొదలైనవన్నీ యిచ్చి అదృష్టవంతులుగా చేయుండ ఖరీదు వెండిది రు: 8/- అచ్చమైన బంగారుది రు 10/- రాగిది రు. 2/-

ఇది అబద్ధమని రుజువు చేయువారికి రు. 500 బహుమాన మివ్వబడును 6a(2-72)

Prof. Bengal Mesmerism House
Hoshiarpur. (A. P. M.)

బహిష్టు యే కారణంవల్ల 4, 5 నెలల నుంచీ గూడ ఆగిపోయినప్పటికీ, "రాజా ప్రబర్తక్" మందు వాడితే వెంటనే నులభంగా ప్రారంభమౌతుంది నిరపాయమైనది. ఖరీదు రు. 2-8-0 పోస్టేజి అ 12 లు. సంతాన నిగ్రహానికి "గర్భబాధావత" ఖరీదు రు 2/-లు. పోస్టేజి అ 12 లు. అన్నికాలకు కుసుమ, తెలుపుకు "సేల్ ప్రదరాంక్" శ్రేష్ఠమైంది. వెల రు 3-8-0 పోస్టేజి అ.1. 2 లు

Calcutta Ayurved Pharmacy, (A)
163-1, Cornwallis Street, Calcutta-6,

CATARACT

Try Degon,s "EYE-CURE" (Regd guaranteed, Specific for CATARACT and all other eye-troubles. No risk. Thousands cured without operation. Safe sure world wide reputed and tested. Success guaranteed, Particulars free Price Rs. 3. Postage As. 12. Please Correspond in English.
KAMALA WORKS, (A. P.)
Panchpota. Benga

కుష్ఠు బొల్లి గాదు, ఏ మందుకు గ్యారంటీ చికిత్సపొందు వివరములకు. యస్. సుబ్బారెడ్డి అండ్ కో., గోవిందపురం. తూర్పుగోదావరి (Via)తణుకు. M C

ఎస్. ఎస్. ఎల్. సి.

పరీక్షాపత్రాలదొంగతనంకేసు

చెన్నపురి, జూలై 18: యస్. యస్. యల్. సి. పరీక్షాపత్రాలను దొంగిలించి బహిరంగపరిచినారనే నేరంకింద రాజగోపాలనాయుడు, చెల్లయ్యఅను వారిపై కేసు విచారణ తిరిగి నేడు జరిగినప్పుడు ప్రాసిక్యూషన్ తరఫున ముగ్గురు సాక్షులు విచారించబడిరి. వారు రాజగోపాల నాయుడు బావమరది అయిన జి. నారాయణస్వామి నాయుడు, డయొసీషియన్ ప్రెస్ మేనేజరు యస్. ఫిలిప్, ప్రెస్‌లో రహస్యపత్ర ముద్రణ శాఖ పోర్‌మన్ కోషీ.

పరీక్షాపత్రములు దొంగిలించబడుటకు అవకాశము లేదనియూ, రాజగోపాల నాయుడు చదువరి, వ్రాయనేర్చినవాడు కాడనియూ, పత్రాలను బంగీలుగా కట్టుశాఖలో అందరూ నిరక్షరాస్యులే నియమింపబడిరనియూ ఫిలిప్ చెప్పిరి. రాజగోపాలనాయుడు యస్. యస్. యల్. సి. పరీక్షా పత్రములను, ఇంటర్మీడియట్ పురాతనచరిత్ర పరీక్షాపత్రములను బంగీలు కట్టవాడని కోషీ వాంగ్మూలమిచ్చిరి.

విచారణ తిరిగి రేపటికి వాయిదా పడింది.

రాజగోపాల నాయుడు నేరాంగీకరణ

చెన్నపురి, జూలై 19: యస్. యస్. యల్. సి. పరీక్షాపత్రాలను దొంగిలించి బహిరంగపరిచినాడనే నేరంకింద రాజగోపాలనాయుడు, చెల్లయ్య అనువారి కేసులో నేడు మరికొంతమంది ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణ జరిగింది.

రెండవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు సమక్షంలో మొదటి నిందితుడు రాజగోపాల నాయుడు నేరాంగీకరణపత్రం చదువబడింది. నేరాంగీకరణ స్టేట్‌మెంటును నాయుడు స్వచ్ఛందంగానే, ఎవరి ఒత్తిడికల్లనూకాక, ఇచ్చుచున్నట్లు మేజస్ట్రేటుకు తృప్తికలిగిన తరువాతనే స్టేట్‌మెంటు తీసుకోబడింది. రాజగోపాలనాయుడు చదువను వ్రాయను నేర్వనందువల్ల పరీక్షా పత్రాలను ఎట్లు గుర్తుపట్టగలవో చెల్లయ్య చెప్పినాడట. తన సోదరుకుమారుని నిమిత్తమై పరీక్షాపత్రాలు కావాలని చెల్లయ్య రాజగోపాలనాయుడిని కోరినాడు. రెండవ సెంబరుగల యస్. యస్. యల్. సి. పరీక్షా పత్రమును రాజగోపాలనాయుడు జేబులో పెట్టుకొని వచ్చుచుండగా గేటుదగ్గర కాపలాదారు చొక్కాను పైపెనుమాత్రం తడిని [illegible] తిరిగి ఇచ్చివేయగా రాజగోపాల నాయుడు యథాస్థానంలో ఉంచినాడు. అట్లే 1వ సెంబరు పరీక్షాపత్రం కూడా తీసుకొని వచ్చినతరువాత చెల్లయ్య రాజగోపాలనాయుడుకు బయానాగా రు. 100 ఇచ్చినాడు. తరువాత గణితశాస్త్ర పరీక్షా పత్రం, చరిత్రపరీక్షాపత్రం కూడా చెల్లయ్యకు ఇచ్చినాడు. తరువాత ఒకరోజు సాయంకాలం చెల్లయ్య రాజగోపాల నాయుడుకు రు. 300 ఇచ్చినాడు. అందులోనుంచి రు 250 ను నాయుడు కృష్ణప్ప నాయుడు అనువానికి ఒక ఆవును కొనేనిమిత్తం ఇచ్చినాడు. కొద్దిరోజుల్లో పరీక్షాపత్రాలు బహిరంగపడినవనే వదంతి విని భయపడి రాజగోపాలనాయుడు ఆమాటను చెల్లయ్యకు చెప్పగా ఏమీ భయపడనవసరంలేదని ఆతడు చెప్పినాడు.

రాజగోపాలనాయుడు తరఫున న్యాయవాది ప్రశ్నించగా నేరాంగీకరణ స్టేట్‌మెంటను ఇచ్చుసమయంలో ఏమీపంలో పోలీసులుగాని, ఎవరుగాని లేదని మేజస్ట్రేటు సమాధానమిచ్చిరి. కోర్టుహాలుకు ప్రక్కన అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉన్నట్లు తెలియునా అని న్యాయవాది ప్రశ్నించగా తెలియదని మేజస్ట్రేటు చెప్పిరి పరీక్షాపత్రాలను తిరిగి యథాస్థానంలో ఎట్లుంచినాడో రాజగోపాల నాయుణ్ణి ప్రశ్నించినారా అని న్యాయవాది అడగ్గా "అవసరంలేదని భావించితిని" అని మేజస్ట్రేటు చెప్పిరి.

తరువాత ఆవును అమ్మిన సుబ్బరాయపిళ్లే విచారించబడినాడు. ఆవును రాజగోపాలనాయుడు తరఫున కృష్ణప్ప నాయుడు తనవద్ద రు 550 కు కొన్నాడనియూ, కాని రు 250 మాత్రమే ముట్టినదనియూ అతడు చెప్పినాడు. కృష్ణప్ప నాయుడు విచారించబడినప్పుడు ఆవువెల పరంగా కొంత ధనమును రాజగోపాల నాయుడు భార్య తనకు వాయిదాలపై ఇచ్చినదనియూ, తన చిత్తా ఆవర్జాలలో రు 350 తనకు ఇచ్చినట్లు రాజగోపాల నాయుడు వ్రాసినాడనియూ చెప్పినాడు. కృష్ణప్పనాయుడు రాజగోపాలనాయుడు బంధువులు.

చెల్లయ్య, రాజగోపాలనాయుడు ఏదో పత్రాలను గురించి సంభాషించుచుండగా తాను విన్నట్లు కణ్ణుపిల్లైఅను ఒకప్రేపాలవాడు సాక్ష్యమిచ్చినాడు. రాజగోపాలనాయుడు రు 150 కు ఒక ఆవును కొన్నట్లు తనకు తెలియుననియూ, కాని అతడింత ధనము ఎట్లిచ్చెనో తెలియదనియూ కూడా చెప్పినాడు. రాజగోపాలనాయుడు పోలీసులచే [illegible] గానే అతనిని విడిపించుటయత్నించేయుటకుగాను రు 250 ఇవ్వవలసిందని రాజగోపాలనాయుడు భార్య సీతమ్మాళ్‌ను తాను కోరలేదని పిళ్లే న్యాయవాది ప్రశ్నకు సమాధాన మిచ్చినాడు.

విచారణ జూలై 23 వ తేదీ సోమవారానికి వాయిదాపడింది.

బి. అండ్. సి. మిల్లులో బాంబుల ప్రేలుడు

సమ్మె సమాప్తి

చెన్నపురి, జూలై 20: రెండు నాటు బాంబులు, ఒకటి బకింగ్‌హామ్ మిల్లులోనూ మరొకటి కర్నాటిక్ మిల్లులోనూ నిన్న మధ్యాహ్నం ప్రేలి, ఏడుగురు కార్మికులు గాయపడినారు. ఒకనికి గాయములు తీవ్రముగా తగిలినవి. రెండు బాంబులూ స్పిన్నింగు డిపార్టుమెంటులలోనే ప్రేలినవి. వానినుంచి గ్రామఫోను సూదులు వెలువడినవి. కార్మికులు చెల్లాచెదరుగా పారిపోయినారు. భీతివల్ల పని ముగియుటకు అరగంట ముందే కార్మికులు మిల్లులను విడిచి వెళ్లిపోయినారు. ప్రేలిన సమయంలో కార్మికులు కిటికీలగుండా కూడా దూకి పారిపోవుటవల్ల గాజుతలుపులు బ్రద్దలైనవి.

పోలీసులు ఈసంఘటనగురించి విచారణ చేయుచున్నారు. గృహదహన యత్నం నేరంకింద ఒక కేసు రిజిస్టరు చేయబడింది.

మొత్తం 14,500 మంది కార్మికులలో 11,200 మంది నిన్న మిల్లులలో పనికి హాజరైనారు. మిల్లు ప్రాంతమంతటా దిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటయింది.

మిల్లుల్లో పని ప్రారంభమగుటకు ఇంకా న్యాయపీఠట్టుననీ, యంత్రాలన్నిటినీ శుభ్రపరచవలసియున్నదనీ, బాయిలర్లకు ఆవిరి ఎక్కించనప్పటికి పూర్తిగా 24 గంటలు పట్టుననీ మిల్లు డైరెక్టరయిన బి. డబ్లియు. బాచిలర్ పత్రికావిలేఖరులకు తెలియపరిచిరి.

సమ్మెనూలంగా మిల్లుల వస్త్రఉత్పత్తిలో 1 కోట్ల గజాలు కొరవడినట్లు అంచనా వేసిరి.

పనిలోకి పోతద్దని హెచ్చరించుచూ కరపత్రాలను పంచిపెట్టినారని ముగ్గురు కార్మికులను వ్యాసర్పాడిపోలీసులు అరెస్టు చేసిరి.

మున్సిపాలిటీలలో ప్రత్యేక స్థానాలు

చెన్నపురి, జూలై 18: రాబోవు ఎన్నికలమొదలు నంద్యాల, ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిళ్లలో మూడేసిస్థానాలు మహమ్మదీయులకు, రెండేసి షెడ్యూల్డు తరగతులకూ, ఒక్కొక్కస్థానం భారతక్రైస్తవులకు, ఒక్కొక్కస్థానం స్త్రీలకు ప్రత్యేకింపబడవలెనని మద్రాసుప్రభుత్వం ఉత్తరువు చేస్తోంది.

[illegible] స్థానాలు మహమ్మదీయులకు మూడు స్థానాలు షెడ్యూల్డు తరగతులకు, ఒకస్థానం భారత క్రైస్తవులకు ఒక స్థానం స్త్రీలకు ప్రత్యేకింపబడినట్లుకూడా ప్రకటించబడింది.

బళ్లారి ఎన్నికలతగవు విచారణ

చెన్నపురి, జూలై 19: బళ్లారిజిల్లా (పల్లెప్రాంత) మహమ్మదీయ నియోజక వర్గంనుంచి మద్రాసు శాసనసభ సభ్యులుగా హజీమహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ ఎన్నికకు ఆక్షేపణతెలుపుచూ వారిప్రత్యర్థి యస్. అబ్దుల్ రజాక్ సాహెబ్ పెట్టిన పిటిషన్ విచారించుటకుగాను గవర్నరు బళ్లారి జిల్లాజడ్జి డబ్లియు. డబ్లియు. జార్జిసన్ అధ్యక్షతక్రింద ఈ క్రిందివారిని కమిషన్‌గా నియమించిరి: శ్రీ పి. పున్నయ్య (కెల్లూరు అడ్వొకేటు), వై. బాలిరెడ్డి (కర్నూలు వకీల్), మద్రాసు శాసనసభ డిప్యూటీ సెక్రటరీ శ్రీ యం. సూర్యనారాయణగారు రెజిస్ట్రారుగా నియమించబడిరి.

కాకినాడ దేవాలయాలలో హరిజనప్రవేశం

కాకినాడ, జూలై 17: ఈనగరంలో ముఖ్యమైన 5 దేవాలయాలలో గతవారం హరిజనులకు ప్రవేశమివ్వడమైనది. కొమాండూరి శఠగోపాచార్యులు, కృష్ణబ్రహ్మశాస్త్రిగార్ల నాయకత్వాన హరిజనులు భజనలు చేసుకొంటూ దేవాలయాలకు వెళ్లి సేవలుచేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

బి. ఎ. పరీక్షాఫలితాలు

నాలేరు, జూలై 19: మే 1947 లో జరిగిన బి. యస్. సి. (ఆనర్సు) పరీక్షలో పార్టు II (కెమికల్ టెక్నాలజీ మెయిన్)లో ఈ క్రింది నంబర్లవారు ఉత్తీర్ణులైనారు:

ఫస్టుక్లాసు: 241 242 243 246 248 251.

సెకండ్ క్లాసు: 240 241 245 247 249 250 252 253.

పట్టణ వార్తలు

ఉపాధ్యాయుల ప్రావిడెంటుఫండ్లు

చెన్నపురి, జూలై 18: ఉపాధ్యాయులకు ప్రావిడెంటు ఫండ్లను ఇచ్చు విషయంలో ఆలస్యమౌతున్నదనీ, ఒక్కొక్కప్పుడు ఉపాధ్యాయులు ఉద్యోగం విరమించిన తరువాత, లేక చనిపోయినతరవాత, వారికి లేక వారి వారసులకు రెండు సంవత్సరాలకు కాని ప్రావిడెంటుఫండు చెల్లింపబడటం లేదనీ ప్రభుత్వానికి తెలియవచ్చింది.

ప్రభుత్వం ఇవ్వవలసినభాగాలు నిర్ణయం కావడానికి ఆలస్యం అవుతున్నందువల్ల ఇట్లు జరగుచున్నదట. అందువల్ల చెల్లించవలసిన మొత్తాలు బాగా తక్కువగా ఉన్నట్లయితే, పెద్ద అభ్యంతరంలేని చోట్ల వెంటనే చెల్లించి తరువాతఅక్కౌంట్లు సరిదూరుకొనవచ్చునని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

కార్పొరేషన్ ఉపాధ్యాయుల వేతనాల హెచ్చింపు

చెన్నపురి, జూలై 18: స్థానికసంస్థల కింద సెకండరీపాఠశాలలోపాధ్యాయుల వేతనాలను ఇటీవల ప్రభుత్వం నిర్ణయించినట్లుగానే కార్పొరేషన్ ఉపాధ్యాయులకు కూడా ఇవ్వవలెనని కార్పొరేషన్ అధికారులు నిశ్చయించిరి. అట్లు హెచ్చించుటవలన కార్పొరేషన్‌కు సాలీనా ఆదనంగా రు 50,000 ఖర్చు కాగలదట.

విద్యార్థుల స్కాలర్‌షిప్పులు

చెన్నపురి, జూలై 18: కళాశాలా విద్యార్థుల జీతాలను నూటికి 25 వంతున హెచ్చించినందువల్ల వచ్చు రాబడిలో అయిదవవంతును బీదలు, అర్హులైన విద్యార్థులకు అర్థవేతనాలు ఏర్పాటుచేయుటకునిని యోగించాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

సమ్మెరోజుల్లో టెక్స్‌టైల్ కార్మికులకు వేతన నిరాకరణ

చెన్నపురి, జూలై 18: కోయంబత్తూరు శ్రీ బాలసుబ్రహ్మణ్య మిల్లులలోని స్పిన్నింగ్ కార్మికులకు, కొయారి టెక్స్‌టైల్స్ లిమిటెడ్ కార్మికులను సమ్మెరోజుల్లో వేతనాలు ఇవ్వనక్కరలేదని, ఆ రెండు మిల్లులలోనూ తగవుల పరిష్కారానికి నియమింపబడిన న్యాయస్థానములు తీర్పులిచ్చినవి. తీర్పులను ప్రభుత్వం [illegible]

దిగువభవానీ ఆనకట్ట

చెన్నపురి, జూలై 18: కోయంబత్తూరు, జిల్లాలో దిగువ భవానీనదిపై ఆనకట్ట నిర్మాణం త్వరలో ప్రారంభంకాగలదని తెలుస్తున్నది. నిర్మాణానికి స్కీము, అంచనాలు తయారైనట్లు, వానిని మద్రాసుప్రభుత్వం పరిశీలించుచున్నట్లుకూడా తెలియుచున్నది. ఈ సంవత్సరం బడ్జెటులో ఈ నిర్మాణానిమిత్తం రు 28 లక్షలు ప్రత్యేకించబడింది.

బళ్లారి ఎన్నికలతగవు విచారణ

చెన్నపురి, జూలై 19: బళ్లారిజిల్లా (పల్లెప్రాంత) మహమ్మదీయ నియోజకవర్గంనుంచి మద్రాసు శాసనసభ సభ్యులుగా హజీమహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ ఎన్నికకు ఆక్షేపణతెలుపుచూ వారిప్రత్యర్థి యస్. అబ్దుల్ రజాక్ సాహెబ్ పెట్టిన పిటిషన్ విచారించుటకుగాను గవర్నరు బళ్లారి జిల్లాజడ్జి డబ్లియు. డబ్లియు. జార్జిసన్ అధ్యక్షతక్రింద ఈ క్రిందివారిని కమిషన్‌గా నియమించిరి: శ్రీ పి. పున్నయ్య (కెల్లూరు అడ్వొకేటు), వై. బాలిరెడ్డి (కర్నూలు వకీల్), మద్రాసు శాసనసభ డిప్యూటీ సెక్రటరీ శ్రీ యం. సూర్యనారాయణగారు రెజిస్ట్రారుగా నియమించబడిరి.

ప్రభుత్వంచే ప్రతివిత్తనాల దిగుమతి

చెన్నపురి, జూలై 18: మద్రాసు రాష్ట్రంలో ప్రతివిత్తనాల కొరతను తీర్చడానికిగాను హైదరాబాదులో 2,000 టన్నులవిత్తనాలను ప్రభుత్వంకొని, అమ్మకపువెలకు గాని అంతకు తక్కువ ధరకుగాని రైతులకు అమ్మాలని రెవిన్యూబోర్డు చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరించిరింది. అయితే హైదరాబాదులో కొనుబడి వెల మణుకు రు 10 కు మించకూడదని ప్రభుత్వము షరతుపెట్టింది.

మద్రాసు ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారు

చెన్నపురి, జూలై 18: మద్రాసు ప్రభుత్వానికి ఆర్థిక వ్యవహారములలో సలహానిచ్చుటకుగాను ఒక నిపుణుని నియమించదలచినట్లు తెలియుచున్నది.

మద్రాసుకు రెండుకొత్త పోలీసు డివిజనులు

చెన్నపురి, జూలై 18: చెన్నపురి సరిహద్దులను పెంచినందువల్ల ప్రభుత్వం మరి రెండు డివిజనులను సైదాపేట (జె) డివిజన్, సెంబియం (కె) డివిజన్ సృష్టించిరి.

అంతర్జాతీయ విద్యార్థి సేవాసంఘం

రంగూన్, జూలై 16: చెన్నపురిలో అంతర్జాతీయ విద్యార్థి సేవాసంఘం ఆసియా ప్రాంతీయ సమావేశం జయప్రదంగా జరిగిందని సమావేశానికి హాజరైన బర్మా విద్యాశాఖా మంత్రి అబ్దుల్ రజాక్ చెప్పిరి.

బర్మాలో రాజకీయాలను భారతీయులు వరిశీలిస్తున్నారనీ "స్వాతంత్ర్య పథంపై మా భారతీయులు మీకు బాగా వెనుక పడియున్నారనీ" తనతో కొందరు చెప్పినారనీ కూడా రజాక్ చెప్పిరి.

మచ్చలు మాయమగును!

"అద్భుతమైన మీ చికిత్సను కొన్ని వారాల క్రితం తెలుసుకొన్నంతవరకు, నా ముఖముమీద మచ్చలతో చాల సార్లు అవస్థపడ్డాను. వాల్డర్మ పుణ్యమా అని యిపుడు నా ముఖం నిర్దుష్టంగా వున్నది. చర్మవ్యాధులన్నిటికీ, అవసరమైనప్పుడు సిద్ధంగా, ఒక బుడ్డి మీ వాల్డర్మ ఆంటి సెప్టిక్ మందును యిక యెప్పుడు దగ్గర వుంచుకుంటాను."

శ్రీమతి ఐ. టి., బ్లాక్‌బరన్.

జిడ్డులేని మీగడవంటి మందు

జిడ్డులేని తెల్లని వాల్డర్మ చర్మముమీద గుద్దిన మొదటిసారికే, దానిలోవున్న రెండు విషనివారక ద్రవ్యములు వెంటనే పనిచేయ మొదలుపెట్టును. అవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి, మలినములను తొలగించుచు, చర్మవ్యాధులకు విశేషముగా కారణభూతమైన వివిధ క్రిమి సముదాయములను సంహరించును.

మంట ఆగిపోవును. ఎగ్జిమా, డర్మటిటిస్, కురుపులు, దద్దుర్లు, మెంటిమలు, సాధారణ చర్మవ్యాధులు అంతరించును. వాల్డర్మ యొక్క కొత్తఆయిల్-ఇన్-వాటర్ ఎమల్షన్ బేస్‌వల్ల విషపదార్థమంతయు వడిగట్టబడి, తిరిగి అంటువ్యాధి రాకుండ చేయబడును.

చర్మశాస్త్రవేత్తలచే పరీక్షింపబడి, వాల్డర్మ మరకకాదు. చర్మంమీద కనబడదు. శరీరం మీద యెచ్చటనైనా ఎప్పుడైనా వాడవచ్చును.

మంచి కెమిస్టులవద్ద, డీలర్లవద్ద దొరకును.

ఇండియాకు సోల్ ఏజంట్లు:
తామస్ కుక్ అండ్ సన్ లిమిటెడ్,
బొంబాయి.



DOUBLE-ANTISEPTIC
Valderma
THE Non-Greasy BALM

సోడా ఫ్యాక్టరీలకు కావలసిన ముఖ్యావసరములు

ఎస్సెన్సులు, క్రౌన్ కార్కులు, కెమికల్సు, CO_2 గ్యాస్ సిలిండరులు, సోడావాటర్ కాళీ సీసాలు, శాక్రిన్ పౌడరు (గ్యారంటీడ్ 550) ఫ్యాక్టరీలకు సోడా వాటర్ మిషనరీ, ఏరియేటెడ్ వాటర్ ఫ్యాక్టరీలకు కావలసిన అన్ని యితర పరికరములు దొరకును.

దయచేసి యీ క్రింది వారికి వ్రాయుడు:—

ODHAWJI LAWJI & Co.,
144-B, Princess Street,
BOMBAY 2.

మంచి ఆరు గుళ్ల 1948 క్రొత్త మాడల్ సేఫ్టి పిస్టల్

పిట్టలనేకటగా వెంట వెంట 6 సార్లు ప్రేలును. మీ ఆస్తులను, ప్రాణములను రక్షించుటకు ఇంతకంటె మేలైన పిస్తోలు లభింపదు. దాన్ని చూచినా, మ్రోతవిన్న అడవి మృగములు పారిపోవును. నిజమైన రివాల్వరువలె కనిపించును. సైజు 7½" × 4" ఈ పిస్తోలులో సుమారు 1" గుళ్లు వుపయోగించబడినవి (అలారం డిస్కులుకూడ గలవు. ఈపిస్తోలులు మేముమాత్రమే సప్లయిచేయుదుము వెల: నెం 7777 — 55 గుళ్లు రు 4—8—0 మేలు రకము నెం 8888—55 గుళ్లు రు 5—13—0 నెం 9999—85 గుళ్లు రు 6—12—0. ఎక్స్ట్రా స్పెషల్ - 100 గుళ్లు రు 8—12—0, పిస్తోలు తైలము బుడ్డి 1-కి రు 0—8—0

AMERICAN TRADING CO., (A. P.) JULLUNDHUR CITY.
3 (2-45)

VIROL విరాల్

ఎదుగుటకు ఆహారము

విరాల్, ప్రసిద్ధమైన కేంద్రీకరింపబడిన పోషణాహారము. ఎదుగుటకు, సమముగా దేహసౌష్ఠవము చేకూరుటకు, అవసరమైన ద్రవ్యములన్నియుండీనిలో కలవు. అది శరీరమును, ఎముకలను, కండరములను వృద్ధిపరచి, బలహీనముగా నున్న బిడ్డలకు సత్తువ నిచ్చి, బలిష్ఠముగా నున్న బిడ్డలను యింకను బలిష్ఠముగా చేయును.

VIROL LIMITED, LONDON, ENGLAND.

Allenburys
Glycerine & Black Currant PASTILLES
గొంతు రాచుకొనిన జబ్బులకు

అసలు కమలములవలె ప్రకాశించును
సన్ క్వాలిటి రంగూన్ కమలములు
సన్ కెమికల్ డ్రైమన్ కంపెనీ,
437, సాకార్ పేట్,
మదరాసు.